Regd No. H 18 | విడిప్రతి 30 పైసలు | శుక్రవారం 23-2-73

ఆల్‌విటాల్
నరముల పటుత్వము, రక్తవృద్ధి, వీర్యశక్తి కలిగించు నూతన టానిక్కు నాసంగను.
220 మి. లీ. రూ. 5-90 లు
450 మి. లీ. రూ. 10-90 లు
అన్ని మందుల షాపులలోను దొరకును.
☞ కోరినవారికి కేటలాగు ఉచితం
వి. యస్. శర్మా,
రాయాజీవీధి - నెల్లూరు.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు
సంపుటి 45 | సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 7

24-2-73 శనివారంనుండి
నెల్లూరు శ్రీలీలామహల్ లో
HATARI
హటారి (కలర్)
[illegible] క్రూర మృగములతోనిండినచిత్రం. కుటుంబ సమేతంగా చూడండి.

# ఎవరికి వారే?

## కాంగ్రెసు-కాంగ్రెసేతర నాయకులు కడకు చీలిపోతారా?

ఆ దరి ఆశాపూర్వకలా ఢిల్లీ మీద, ఇందిరాగాంధీమీద, ఫిబ్రవరి 27 మీద వున్నాయి. ఆనాడు రాష్ట్రపతి ప్రసంగం మీద జరిగే చర్చకు ప్రధాని సమాధానం చెపుతుంది. ఆసమాధానంలో రాష్ట్రసమస్య పరిష్కారాన్నికూడా ఆమె సూచించవచ్చునని కొందరి ఆశాభావం.

ప్రధాని రాష్ట్ర సమస్యనుగూర్చి చెపుతుంది. కాని ఒకేసారి పరిష్కారం ఆమె ప్రసంగంలో వుంటుందనుకోవడానికి లేదు. పరిష్కారం ఆచరణలో జరుగుతుందని ఆశించడానికికూడాలేదు. అయితే, పరిష్కారమార్గాలకి [illegible] ప్రారంభమయ్యాయి; ఆగకొనసాగుతాయి; తప్పకుండా సఫలితాన్నిస్తాయి. అయితే కాలవ్యవధినిగూర్చి మాత్రం ఊహించలేము.

మొన్న పార్లమెంటు కాంగ్రెస్ కమిటీ సమావేశంలో ప్రధాని ఒకప్రశ్నకు సమాధానమిస్తూ, ఆంధ్ర సమస్యను ఆంధ్ర సమస్యతో ముడిపెట్టవద్దని చెప్పింది. ఆమె మాటలులో ఆంధ్రప్రదేశ్ విభజన వుండబట్టి, ఈవిధంగా వెలిబుచ్చినట్టుందని కొందరు అభిప్రాయపడుతున్నారు. కాంగ్రెస్‌పార్టీకి రాజీనామాయిచ్చి, 19తేది ప్రతిపక్షస్థానాల్లో కూర్చుంటామని కొంతకాలంగా తిరిగిపోయిన పార్లమెంటు సభ్యులు, రాష్ట్రపతిని కలుసుకున్న తర్వాత తమ్మకిగపదం పాడడంలో కూడా కొందరికి ఆశకనిపిస్తున్నది. వేర్పాటు అంగీకరించబడుతుందని రాష్ట్రపతి రహస్యంగా పూచీపడ్డారని, అందువల్ల వీరు చల్లగా సర్దుకొని వుంటారని వీరిపూహ. కాని విషయజ్ఞులు ఈఆశలకు, పూహలకు విలువివ్వడంలేదు. తొందరపడి వీరు నిర్ణయానికి రావడానికిలేదని వీరు హెచ్చరిస్తున్నారు.

ఒక గమనార్హమైన విషయముంది: ఆంధ్రప్రాంతంలో వుండి ఆలోచించడానికి, మాట్లాడడానికి హైదరాబాదులోనో, ఢిల్లీలోనో వుండి ఆలోచించడానికి చాలా తేడా వుంది. ఆవేశము, ఉద్రేకము, ఉద్యమము, ఒత్తిడులతో కూడిన వాతావరణం అక్కడుంది; ఇక్కడ లేదు. ఆంధ్ర నాయకుల ప్రకటనలలో, వైఖరిలో, ఇక్కడికి అక్కడికి తేడా కనపడడానికి అదే కారణం. అన్ని దృక్పథాలను, సమస్యను పరిశీలించే అవకాశం ఢిల్లీలో లభిస్తుంది. అందువల్ల ఆంధ్రనాయకుల మాటలలో చేతలలో ఏదైనా వ్యత్యాసం కనిపిస్తే అపోహపడకూడదేమోననిపిస్తుంది; అది వాతావరణ ప్రభావమనుకోదగి వుంటుందేమోననిపిస్తుంది.

**మా హైదరాబాదు విలేఖరి వృత్తాంతం**

రాష్ట్రపతి శ్రీ గిరి తన ప్రసంగంలో మరలా రాష్ట్ర ప్రసక్తి తెచ్చారు; హింసాకాండకు స్వస్తిచెప్పి, శాంతియుత పరిష్కారానికి ప్రభుత్వంతో సహకరించవలసిందిగా ఆయన విజ్ఞప్తిచేశారు. ప్రధాని కూడా మామూలు పరిస్థితులు నెలకొనడం అవసరమని ప్రకటించింది. ఉద్యమంలో కాంగ్రెస్ - కాంగ్రెసేతరులమధ్య చీలికలు తెచ్చే ఉద్దేశ్యం తనకులేదని; సంప్రతింపులకు ప్రతిపక్ష ముఖ్యులనుకూడా ఆహ్వానించగలనని ఆమె వెలిబుచ్చింది. 27 తేది లోగా ఢిల్లీలో తిరుగా సంప్రతింపులు ప్రారంభం కాబోతున్నాయి.

రాష్ట్రంలో పరిస్థితి మామూలు గాకపోయినా, ప్రశాంతంగా వుందనేచెప్పాలి. ప్రశాంతత అంటే, కాల్పులు చావులు లేకపోవడమనుకోవచ్చు. కాని ప్రజాజీవితం దిగ్బంధంలోనేవుంది. నిన్న, నేడు రైళ్ళ రాకపోకలు ప్రారంభమయ్యాయి. కొత్త అవాంతరాలేమీలేకుంటే, మామూలు పరిస్థితులకు అది దారితీయవచ్చు. కాని ఆఫీసులు, ఆస్పత్రులు పనిచేయనిదే మామూలు పరిస్థితులు ఏర్పడ్డాయని చెప్పడానికిలేదు. ఢిల్లీ నాయకుల ఉద్దేశ్యంలో 'నార్మల్సీ' అంటే ఇటువంటి పరిస్థితినే వుంటుంది.

ఉద్యమ ప్రవృత్తి కొంత తగ్గినట్లే భావిస్తున్నారు. పికెటింగులు, అరెస్టులు, విడుదలలు తప్ప దుస్సంఘటనలేమీ లేవు. మంగళగిరిలో నాటుబాంబుల ఉత్పత్తికేంద్రం బయటపడటం ఒక్కటి పెద్ద సంఘటన.

ఇక రాజకీయంగా- మంత్రిత్రయం ఢిల్లీకి పోయిరావడం, కాంగ్రెస్ వర్గాలలో పెద్ద మార్పునే తెచ్చినట్టు కనబడుతుంది. వారిలో మునుపటి తీవ్రత లేదు. ఉపన్యాసాలు, రాజీనామా ప్రసక్తులు లేవు. బి. వి. సుబ్బారెడ్డిగారుకూడా వైద్య పరీక్ష, విశ్రాంతిపేరుతో పదిరోజులపాటు దూరమైనారు. ఆయన ప్రకటనల ధోరణిలోకూడా మార్పు కనబడుతుంది. ఈసారి ఆయనా ఢిల్లీకి పోవచ్చు. తాము కాంగ్రెస్‌వాదులమే

—కొరవ 6 వ పేజీలో

అసలు బి. వి. విలేకరులకు ఆవిధంగా చెప్పాడా?

# పెళ్లకూరు బి. వి. కి ఉద్యమంలో చేరుతానని చెప్పనేలేదట!

22 తేది ఆంధ్రపత్రిక, ఆంధ్రజ్యోతి పత్రికలలో పెళ్లకూరు రామచంద్రారెడ్డిని గూర్చిన వార్త ఒకటొచ్చింది. నెల్లూరులో శ్రీ బి. వి. సుబ్బారెడ్డిగారు చెప్పినట్లు నెల్లూరు విలేకరి వ్రాసిన వృత్తాంతాన్ని 'ఆంధ్రజ్యోతి'లో ఈ విధంగా ప్రకటించబడింది:

"ఆ ప్రాంతీయ సమైక్యతావాదిగా వున్న కోవూరు శాసనసభ్యుడు శ్రీ పెళ్లకూరు రామచంద్రారెడ్డి తనను మద్రాసులో కలుసుకొని, ఆంధ్రోద్యమంలో తనతో చేరడానికి తన అభీష్టాన్ని తెలియజేశారని, ఇక్కడ స్థానికపెద్దలను కలుసుకొని, వారితోపాటు చేరవలసిందిగా ఆ మనిషికి తాను సలహాయిచ్చినట్టు శ్రీ సుబ్బారెడ్డి వెల్లడించారు."

ఇదీ ఆ వార్త. ధృవీకరించుకొనం ప్రయత్నిద్దామని రామచంద్రారెడ్డిగారికి మద్రాసుకు ఫోను చేశాము. ఆయన చెప్పిన మాటలు యథాతథంగా దిగువనిస్తున్నాము.

"19 తేది రాత్రి 8-30 గంటలప్పుడు నేను శ్రీ కిలారి గోపాలనాయుడు, మునిరత్నం నాయుడుగార్లతో కలసి సవేరా హోటల్‌కుపోయి 326 నంబరు రూములో బి. వి. సుబ్బారెడ్డిగారిని కలుసుకున్నాము. ఆ సమయంలో శ్రీ రేబోలు హనుమయ్య, గంగవరం రామస్వామిరెడ్డి గారలుకూడా అక్కడ వుండినారు. నన్నుచూచి బి. వి. 'మీరు మద్రాసులోనే వున్నారటనే' అన్నారు 'అవును' అన్నాను. తర్వాత గోపాలనాయుడు గారితో ఒకటి రెండు మాటలు మాట్లాడారు. మేము తిరిగి వచ్చేశాం. నేను ఉద్యమంలో చేరదలచుకున్నట్లు ఆయనతో వెలిబుచ్చాననడం కాని, స్థానిక పెద్దలతో కలుసుకొని, వారితోటి పనిచేయమని సలహా చెప్పాడనడం కాని కేవలం కల్పితము. అంత పెద్ద నాయకుడైన బి. వి. నెల్లూరులో ఆ విధంగా చెప్పివుంటాడంటే నేను నమ్మను. నాను

—కొరవ 6వ పేజీలో

రోటరీక్లబ్బు నెల్లూరు

నెల్లూరు పరిసర ప్రాంతములలో కలరావ్యాధి వున్నట్లు తెలియుచున్నది. కాని ఆరోగ్యశాఖ సిబ్బంది సమ్మెలో వుంటున్నారు. అందుకని ఈ సందర్భమున రోటరీక్లబ్బువారు సహాయపడదలచినారు. నెల్లూరు రోటరీక్లబ్బువారి ఆధ్వర్యమున ఉచితముగా కలరా యింజక్షన్లు యిచ్చుటకు తగు యేర్పాట్లుకావింపబడినవి. తీసుకొనదలచినవారు క్రింది అడ్రసుకు రావలసిందిగా కోరుచున్నాము.

శ్రీ వెంకటేశ్వర నర్సింగ్ హోమ్,
వెంకటేశ్వర టాకీస్‌దగ్గర - నెల్లూరు.1.

సమయం: ఉదయం 8-30 నుండి 12 వరకు, సాయంకాలం: 5-30 నుండి 7-30 వరకు

టెలిఫోన్: 504.

—కె. గోపాలరెడ్డి,
కార్యదర్శి రోటరీక్లబ్బు నెల్లూరు.

కామధేను శిల్క్స్
(APPROVED RETAIL GALICO SHOW ROOM)
న్యూ టెక్స్‌టైల్స్ షో - రూము
చిన్నబజారు (Tel: 946) నెల్లూరు.
మీ అభిరుచులకు అనుగుణంగా నాగరిక డిజైనులలో
అన్నిరకములు తెప్పించియున్నాము.
కంచి - కొళ్ళేగాల్
ధర్మవరం - బెనారస్
ఔరంగాబాద్ - వరయూర్
మాధవరం - మధుర
కోయంబత్తూరు - కోడంబాకం
గ్వాలియర్, కాల్ సిల్క్స్, బాంబే డైయింగ్,
మఫత్‌లాల్ బెంగాల్ సూటింగులు
షర్టింగులు, ధోవతులు.
"సీ త్రూ పెరీకాట్ షర్టింగు" మావద్దేదొరుకును
దయచేసి ఒకసారి విచ్చేయండి. అందరి కోర్కెలు తీర్చగల
కామధేనువు అని రుజువుకాగలదు.

☆ జమీన్ రైతు ☆

శ్రీ పరీధావి మాఘ బహుళ షష్ఠి శుక్రవారం 23-2-73

# క్షమించాలి!

ఈవారం 'జమీన్ రైతు'ను ఆరే ఆరు పేజీలతో వెలువరిస్తున్నాం. వ్యాకుల భారంతోనే, మితిమీరిన బాధతోనే ఈపని చేస్తున్నాము. వ్యవధిలేక గాదు; విధిలేక!

ఏమి వ్రాయమంటారు? దేన్ని గూర్చి వ్రాయమంటారు? ఎట్లా వ్రాయమంటారు? స్వేచ్ఛలేదు, స్వతంత్రంలేదు; అనుకున్నది వ్రాయడానికి లేదు, అవసరమైంది చెప్పడానికి లేదు. కలం ఎట్లాసాగుతుంది? పాత్రికేయుడు గంతగట్టుకున్న గుర్రంవలె, గానుగెద్దువలె మసలడం ఎట్లాసాధ్యం? ఆ నిరుత్సాహానికి, నిర్వేదానికి ప్రతీకమే జీవంలేని, రూపంలేని ఈ సంచిక.

బ్రిటిష్ ప్రభుత్వపు నిరంకుశ విధానాన్ని ఎదిరించింది 'జమీన్ రైతు'. జమీందార్ల దౌర్జన్యాలకు దాష్టీకాలకు గురియైంది 'జమీన్ రైతు'. కాని నేటిదుర్భర దుస్సహ పరిస్థితులను మాత్రం భరించలేదు. భావదాస్యమనేది ప్రత్యక్షంగా అనుభవించే మహద్భాగ్యం మన ప్రజారాజ్యంలోనే సంభవిస్తున్నది! ఒక్క జమీన్ రైతేకాదు; ఆంధ్రదేశంలోని అన్ని పత్రికల స్థితి అంతేనేమో; అందరు పాత్రికేయులగతి అంతేనేమో!

రాష్ట్రంలో ఉద్యమానికి ఏ పత్రికా వ్యతిరేకంగాలేదు—ఒక్క 'విశాలాంధ్ర' తప్ప. ఏ పత్రికా సమైక్యతావాదాన్ని పట్టుకొని వ్రేలాడ దలచలేదు; వేర్పాటుకు విముఖతను ప్రకటించదలచలేదు. 'జమీన్ రైతు' కూడా విభజన అనివార్యమని చిత్తశుద్ధితో నమ్మింది; సమైక్యత అసాధ్యమని హృదయపూర్వకంగా భావించింది. సంప్రదింపులు, చర్చలతో కాలాన్ని వ్యర్థంచేయకుండా, రాష్ట్రాన్ని విభజించి, ప్రజలను కాపాడమని ప్రాధేయపడింది. పత్తిడితోకాదు, భయంతోకాదు, లేక మరో కారణంతోకాదు; పరిస్థితులు ఆ విధంగా పరిణమించచేసినవి గనుక, ప్రత్యేకాంధ్ర అనేది ప్రజానినాదమైపోయింది గనుక, ఉభయ ప్రాంతాలవారు విభజన తమకు హితకరమని అనుకుంటున్నారు గనుక, విభజన వివేకవంతమని విశ్వసించాము. అదెంతశీఘ్రంగా జరిగితే, అంతత్వరగా ప్రజలు బాధల నుండి బయటపడతారని అభిప్రాయపడినాము. అందులో అరమరికలులేవు, అర్థ హృదయాలులేవు.

పత్రికల కర్తవ్యం అంతటితో తీరిపోతుందా? సంఘంపట్ల, దేశంపట్ల వాటికి వేరేబాధ్యతలులేవా? ఆవేశకావేశాల్లో, వుద్రేకవున్మాదాల్లో మునిగితేలకుండా, దూరంగా ప్రశాంతంగా రాగద్వేషరహితంగా పరిస్థితులను, సంఘటనలను సన్నివేశాలను వీక్షించడం పరిశీలించడం, దేశహితానికి ప్రజాశ్రేయస్సుకు ఉచితమనుకున్నది చెప్పడం పత్రికలు చేయవలసినపనికాదా? ఉద్యమం అదుపుతప్పుతున్నపుడు, విపరీతాలు చేస్తున్నపుడు, విధ్వంసకంగా పరిణమిస్తున్నపుడు, మూగప్రజలజీవితాలను బుగ్గలుచేస్తున్నపుడు నోరుమూసుకొని కూర్చోవడమా పత్రికలు చేయవలసినపని? పిడికిలెత్తలేని, వేదికలెక్కలేని ప్రజల అభిప్రాయాలను ప్రతిబింబింపచేయడం పత్రికల ధర్మంకాదా? నాయకులు ఉద్యమాన్ని స్వార్థరాజకీయాలకు దుర్వినియోగించుకుంటే, పవిత్రమైన ప్రజాస్వామ్య సూత్రాలు బలియైపోతుంటే అది ప్రమాదకరమని హెచ్చరించడం పత్రికల కర్తవ్యంకాదా? ఏ సమస్యనైనా, ఏ విషయాన్నైనా, అన్ని కోణాలనుండి, అన్ని వైపులనుండి, అన్ని దృక్పథాలనుండి విచారించడం, వివరించడం, వ్యాఖ్యానించడం పత్రికలు నిర్వర్తించవలసిన పనికాదా? సత్యాన్వేషణ వాటి వృత్తికాదా?

అవన్నీ చెలామణి కావడంలేదు నేడు. అవన్నీ అసమర్థుల అర్థంలేని, చేతకాని తప్పిదాలు నేడు. విన్నవ్వచెప్పిందే వేదమైపోయింది నేడు. ఇష్టమైందే వ్రాయాలి; ప్రియమైందే చెప్పాలి; బేరాలు తెచ్చుకోవాలి, పూయాలి, పూపాలి, వ్యాపారంగా మెలగాలి. అది చేతకాకుంటే, చేయలేకుంటే శిక్ష అనుభవించాలి!

ఆంధ్రలోని పత్రికలు ఈనాడు ఈ నిస్సహాయస్థితిలో పడిపోయాయి. ఏవార్త వేయాలో, ఏది వేయకూడదో; ఎంత వేయాలో, ఎలావేయాలో; ఏవిధంగా శీర్షికివ్వాలో, ఎంత ప్రమాణం అక్షరాలు వుపయోగించాలో; ఏబొమ్మ ప్రకటించాలో, ఏవి మినహాయించాలో అనేది పత్రికా రచయితలచేతిలో, సంపాదకుల చేతిలో లేదు. పత్రికా నిర్వహణలో, రచనలో వారి చదువులు, అనుభవాలు కొరగానివైపొయ్యాయి. ఏ రష్యాలోనో, చైనాలోనో, లేక పాత హిట్లర్ రాజ్యంలోనో పనిచేసే పొట్టకూటి పాత్రికేయుల బానిసత్వం నేడు తెలుగు పాత్రికేయులకు సంప్రాప్తించింది. ఏ అటవిక రాజ్యంలోనో, మధ్యయుగంలోనో బ్రతుకుతున్నట్టున్నది కాని, ప్రజాస్వామ్యం ప్రాణవాయువుగా పరిగణించే దేశంలో వున్నట్లులేదు. ప్రభుత్వాన్నైతే తిడతాం, తోసివేస్తాం. ఇక్కడ ఎవర్ని అడగగలం, ఎవర్ని నిందించగలం!

భావదాస్యమేకాదు; దానికి అన్ని దిగ్బంధనాలూ తోడైనాయి. ఇవి చిన్నపత్రికల ప్రత్యేక సమస్య. వార్తలులేవు, ప్రకటనలులేవు, బిల్లిగవ్వ రాబడిలేదు; [illegible] పోవలసిన, స్తంభించిపోవలసిన విషమస్థితి. రెండురంగాలలో పోరాడవలసిన స్థితి. ఎవరికోసం పోరాడాలి? ఎందుకోసం పోరాడాలి? ఈ మానసిక సంక్షోభంలో పత్రికను మామూలుగా తీసుకురావడం సాధ్యంకావడంలేదు. పాఠకులు క్షమించాలి!

—

# జనవాణి

★ ★ ★

## కె. వి. ఆర్. వైఖరి

'వైజ్ఞానిక' నాయకుడైన శ్రీ కె. వి. ఆర్. ఉద్యమంలో హింసాకాండ పనికిరాదని విజ్ఞప్తి చేయడం హర్షనీయం. కాను దౌర్జన్యాలను నిరసించడమేగాక, ప్రోత్సహించే నాయకులను విమర్శించడం కూడా కె. వి. ఆర్. చేస్తున్నారు. ఈ వైఖరి అభినందనీయం. ఈ ఉద్యమంలో కె. వి. ఆర్. శాంతిదూతగా వ్యవహరిస్తున్నారని చెప్పవచ్చు.

గుంటూరు, విజయవాడల్లో మహిళలు కూడా ఉద్యమంలో ఉత్సాహవంతంగా పాల్గొంటున్నారు. కాని నెల్లూరు మహిళలు అంతగా ముందుకు రావడంలేదు. ఎవరైనా నైతికవిలువ కలిగిన మహిళ, కె. వి. ఆర్. లాగా శాంతియుతంగా ఉద్యమం నడపాలనే ఉద్దేశ్యంగలమహిళ ముందుకొచ్చి, నాయకత్వం వహిస్తే చాలామంది స్త్రీలు ఉద్యమంలో పాల్గొంటారు అని నాఒక్కడి అభిప్రాయంకాదు. మా చుట్టుప్రక్కల [illegible], మాగా అందరూ అనుకొనేమాట.

నెల్లూరు. — వి. రామసుబ్బారెడ్డి ఎం. వి.

▲

## కావలి మునిసిపల్ కౌన్సిల్ – ఒక ఖండన

కావలి మునిసిపల్ కౌన్సిల్ సమావేశమై కౌన్సిల్ కాలపరిమితిని ఒక్క సంవత్సర పొడిగించవలసిందిగా కోరుతూ ఒక తీర్మానం చేసినట్టు గతవారం 'జమీన్ రైతు'లో చదివాను. కాని ఇంతవరకు అట్టాంటి సమావేశం ఏదీ జరగలేదు. కాబట్టి తీర్మానం చేసే ప్రశ్న ఉదయించదు.

14-2-73 తేదీన కావలి మునిసిపల్ ఛైర్మన్ జిల్లా కలెక్టరుకు ఏదో విషయం చెప్పి కొందరు కౌన్సిలర్లవద్ద చేవ్రాళ్ళు సేకరించాడు. అది మునిసిపల్ టీచర్ల, ఉద్యోగుల జీతాలు చెల్లించమని కలెక్టరును అర్థిస్తూ పంపుకొంటున్న అర్జీ అని వారికొందరు కౌన్సిలర్లకు చెప్పారు. అదియేమైనా, కౌన్సిల్ సమావేశమంటూ జరిగిందిలేదు; మీ పత్రికలో వ్రాసినట్టు తీర్మానం పాస్ చేసి దీలేదు.

కావలి — తోట రామమూర్తి (మాజీ మునిసిపల్ ఛైర్మన్)

▲

## ఉద్యమంలో స్వార్థపరులు

నిస్వార్థంగా ప్రారంభమైన, [illegible] నడుస్తున్న ప్రత్యేకాంధ్రోద్యమంలో అప్పుడప్పుడే స్వార్థపరులు చొప్పుకొంటున్నారు. ఉద్యమాన్ని అక

—కాలం 6 వ పేజీలో

# "రానున్న ప్రమాదం"

## —'ఆంధ్రప్రభ' హెచ్చరిక

'ఆంధ్రప్రభ' దినపత్రిక ప్రత్యేకరాష్ట్రోద్యమానికి అండగా నిలచిన పత్రిక. మూడునాలుగుగా ఆ పత్రిక చదివేవారికి ఆంధ్రోద్యమమే ప్రముఖంగా కనపడి వుంటుంది. ఉద్యమానికి అంత సంపూర్ణ మద్దతునిచ్చింది ఆ పత్రిక. అటువంటి పత్రికకూడా పునరాలోచన పడ్డట్టుంది. ఉద్యమ స్వరూప స్వభావాలపట్ల, దాని ఫలితాలపట్ల, భవిష్యత్ పరిణామాలపట్ల దానికి భయసందేహాలు కలిగినట్టున్నాయి. ఆ విషయం ఇటీవల దాని సంపాదకీయాల్లో ద్యోతకం అవుతున్నది. 20-2-73 తేదీ "రానున్న ప్రమాదం" అనుశీర్షికతోవున్న ఆ సంపాదకీయంలోని కొన్నిభాగాలను దిగువనిస్తున్నాము—

"...వివిధ అభివృద్ధికర కార్యక్రమాలు ఆగిపోవడంవలన ఆంధ్రప్రాంతం విపరీతంగా నష్టపడింది. ఈ కార్యక్రమాలకు కేటాయించిన నిధులు మార్చి నెలాఖరులోగా వినియోగించాలి. వచ్చే ఆర్థిక సంవత్సరానికి కేంద్రంనుండి పొందవలసిన సహాయం వివరాలను తయారుచేయడానికి, రాష్ట్రంలోని అనేక అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన నిధుల వివరాలను సేకరించడానికి ఏ కార్యాలయాలలోను సిబ్బంది లేనందున 1973-74 సంవత్సరానికి ఆంధ్రప్రాంతం అవసరాలకు రావలసిన నిధులు వచ్చే అవకాశం లేకుండా పోయింది. అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఆగిపోయినందున వేలాది కూలీలకు పనిలేకుండా పోయింది. పనులు మధ్యలో ఆగిపోవడంచేత యింతవరకు ఆయాప్రాజెక్టులపై చేసిన ఖర్చు దాదాపు వ్యర్థమైపోయే ప్రమాదముంది. దేశంలోని అన్ని రాష్ట్రాలూ ఐదవ పంచవర్ష ప్రణాళికలో చేర్చవలసిన ప్రాజెక్టులను,పథకాలను రూపొందించుకోవడంలో నిమగ్నమైవుంటే ఆంధ్రప్రాంతం వెనుకబడిన ప్రాంతంగా తయారుకావచ్చును.

"...ఉద్యమానికి ప్రభుత్వోద్యోగుల సమ్మె కొత్తపుంతలు, అధికబలాన్ని యిచ్చినదనడంలో సందేహంలేదు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ నిర్వాహకులు ప్రభుత్వోద్యోగుల సమ్మె విరమణకు సమ్మతించకపోవడంలో ఆశ్చర్యంలేదు. ప్రభుత్వోద్యోగులు వారికై వారు సమ్మెను విరమించే అవకాశం అంతగాలేదు. ఉద్యమనాయకులు ఉద్యమాన్ని సాగిస్తున్నా యితరవర్గాలు రాష్ట్ర సంపాదన బాధ్యతను స్వీకరించిననాడు ప్రభుత్వోద్యోగులు తిరిగి పనులకు హాజరుకావడం సులభమవుతుంది. ప్రభుత్వోద్యోగులు సమ్మెను విరమిస్తే ఉద్యమం బలహీనమవుతుందన్న భయసందేహాలు వున్నంతకాలం ఏ నాయకత్వమూ సమ్మె విరమించవలసిందిగా [illegible]దారులకుకాని, నాన్‌గెజిటెడ్ ఉద్యోగులకుకాని విజ్ఞప్తి చేయలేదు.

"ప్రత్యేకరాష్ట్రం ఏర్పడితే నేడు సమ్మె చేస్తున్న మూడున్నరలక్షల నాన్‌గెజిటెడ్ ఉద్యోగులకు అధికంగా లభించగల ప్రయోజనం ఏమేరకు వుంటుందో ఊహించడం సాధ్యంకాదు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులదృష్ట్యా సిబ్బంది తగ్గించే అవకాశము వుండేమో ఎవరూ చెప్పలేరు. సమస్యకు శీఘ్రంగా పరిష్కారం లభించకపోతే ఆగిపోయిన ప్రాజెక్టులకోసం తాత్కాలిక సిబ్బంది భవిష్యత్తు ఎలావుంటుందో ఎవరూ చెప్పలేరు...

"ప్రభుత్వోద్యోగుల కూడా ఒక ప్రధాన విషయాన్ని విచారించుకోవలసివుంటుంది. వాస్తవానికి ఈ ఉద్యోగుల తిరుగుబాటుకు ప్రజలనుంచి లభించిన సహాయం చాలా తక్కువే అయినా విరాళాలిచ్చిన ప్రతి ఒక్కరూ ప్రభుత్వోద్యోగులను తక్కువగా చూచే ప్రమాదంవుంది. సహాయదౌర్భాగ్యం కొద్ది విరాళాలిచ్చేవారి మనస్తత్వం అలాంటిది. ఇచ్చిన విరాళం కొంచెం కూడా లేకపోయినా ఎంతో సహాయం చేసినట్టు ప్రవర్తించేవారు ఈ 'దాతలు'. ప్రజల దృష్టిలో వీరు ఏమాత్రం చులకన అయినా భవిష్యత్తులో ఎంతో ప్రమాదం వుంటుంది. ఉద్యమం అంతా విద్యార్థులదీ, ప్రభుత్వోద్యోగులదీ అని అందరూ అంగీకరించినా వారు ఎప్పటికప్పుడు సహాయానికై అర్థించక తప్పడంలేదు. ఇంతవరకూ వీరి సహాయనిధి ఏర్పాటుకాలేదు. నాయకులు ఈ సమస్యను సావధానంగా పరిశీలించి త్వరలో తగు ఏర్పాట్లు చేయవచ్చును. కాని రాష్ట్రం మొత్తం అనుభవించవలసి వచ్చే అధిక నష్టాన్ని నివారించేందుకు ప్రయోజనకరమైన మార్గాలను అందరూ కలిసి ఆలోచించడం అవసరం. ఈ విషయంలో ఏమాత్రం అశ్రద్ధ జరిగినా [illegible]కాలంవరకూ శాంతిలేని బాధలను అనుభవించవలసి వుంటుంది."

—ఇవి 'ఆంధ్రప్రభ' సంపాదకీయంలోని భాగాలు.

—

# ఎవరు నాయకుడు?

## —రాజాజీ నిర్వచనం

[అననుకూలపరిస్థితుల్లో ఆత్మను చంపుకోలేక, వీటికి ఎదురీదలేక కాలం వెళ్ళబుచ్చుతున్న పత్రికలలో 'ఆంధ్రజ్యోతి' ఒకటి. వ్యతిరేకతకు గురికావడానికి, బాధ్యతలను విస్మరించక, తాను చెప్ప దలచుకొన్నది పెద్దల మాటలలో చెప్తూ, సామ్యాలను విశ్లేషిస్తూ, తనకర్తవ్యాన్ని మెలకువగా విజయవంతంగా నిర్వహిస్తున్నది ఈ పత్రిక. 'ఒకసారి ఆలోచించండి' అనే శీర్షికతో 17-2-73 తేదీ వ్రాసిన సంపాదకీయంలో 1951 సెప్టెంబరు 27 తేదీ హోం మంత్రిగా స్వర్గీయ రాజాజీ పార్లమెంటులో చేసిన సుభాషితాలను వుదహరించింది. వాటిని యథాతథంగా దిగువ ఇస్తున్నాము. —సం. జ. రై.]

'నాయకత్వం, సంయమనం, దౌర్జన్య రాహిత్యం ప్రాతిపదికలు కానినాడు ప్రజాస్వామ్యం విఫలమౌతుందని నా అభిప్రాయం.'

'పావులారిటీకోసం అంతులేని దాహం ప్రజాస్వామ్యం కాదు. పార్లమెంటు సభ్యులైనవారు, మంత్రులైనవారు పావులారిటీ ఎక్కడ పోగలదో అని అంతులేకుండా బెదిరిపోవడమైనా ప్రజాస్వామ్యం కాదు. పావులారిటీకోసం తాపత్రయానికి, ప్రజాస్వామ్యానికి పొత్తుపెట్టడం తగదు.'

'ప్రజలను నడిపే నాయకులు మనకు కావాలి. ప్రజల వెనుక నడిచేవారు కాదు. ఈ మాటలను ప్రైవేట్‌గా, పబ్లిక్‌గా ఎల్లప్పుడు నేను గట్టిగా నొక్కి చెబుతూనే వున్నాను.'

'ఈ మాటలు చెప్పినందుకు కొందరు నన్ను అపార్థం చేసుకొనడం కద్దు. నియంతృత్వాన్ని నేను అభిమానిస్తున్నట్టుగా భావించడంకూడా కద్దు. అయినా, ప్రజాస్వామ్యానికి నైతిక నాయకత్వం ముఖ్యావసరమని నా దృఢవిశ్వాసం. ప్రతిరోజు వేవేలు కొట్టించుకొనడానికి తాపత్రయం నైతిక నాయకత్వం కానేరదు. ప్రజాస్వామ్యానికి నిజమైన, స్థిరమైన పునాది ప్రజల వేవేలకు తాపత్రయం చెందని నైతిక నాయకత్వమే.'

'పార్లమెంటు సభ్యులుగా ఎన్నికైనవారు ఏది న్యాయం, ఏది అన్యాయం, ఏది ధర్మం, ఏది అధర్మం అనే ప్రశ్నలకే ప్రాధాన్యమివ్వాలని నేను మనసారా కోరుకుంటున్నాను. దేశానికి ఏది మేలు చేస్తుందని మాత్రమే వారు ఆలోచించాలి; ఏది ప్రజలలో తమ పలుకుబడిని పెంచగలదు, లేదా ఏది ప్రజలలో తమ పలుకుబడిని దెబ్బ తీయగలదు అని చూడడం కాదు. న్యాయమని, ధర్మమని తాను నమ్ముతున్నదాన్ని చేయడం సందర్భంలో ఏ న్యాయశీలి, ఏ ధర్మపరుడు ఇందువల్ల తన పలుకుబడి పెరుగుతుందా, తగ్గుతుందా అనే ఆలోచన చేయనేరాడు.'

'నైతిక నాయకత్వం అంటే ఆత్మప్రబోధం ప్రకారం నడుచుకోవడమే. ఈ విధంగా నడుచుకోవడం వల్ల ప్రజా మోదాన్ని, ప్రజా గౌరవాన్ని పొందాలనే కాంక్షతోనే ఏదీ చేయరాదు.'

'ప్రజాస్వామ్యంలో ప్రజానాయకునికి నిజమైన విజయం తమ నాయకుడు తమ హర్షామోదాల కోసం తాపత్రయం చెందడంలేదన్న అనుమానం ప్రజలకు కలిగినప్పుడే.'

'ఒక విషయమై మీకు అట్టి సందేహం అక్కరలేదు. న్యాయానికి, ధర్మానికి అన్యాయానికి యుద్ధం సర్వదా మన అంతరంగంలోనే.'

—

# ఎరువుల కొరత—

## బ్లాక్ మార్కెట్‌కు బలికావడంతప్ప రైతుకు మరొక మార్గంలేదా?

### సమితులకు కేటాయించిన ఎరువులుకూడా చీకటిమార్కెట్‌కు చేరుతున్నాయా?

ఈ సంవత్సరం రసాయనిక ఎరువులకై రైతులుపడినబాధ ఎంతో చెప్పలేము. రైతులది ఎప్పుడూ, దేనికి సంబంధించి అయినా మూగబాధ. అది ఇతరులకు వినబడదు; వినిపించచేసేగొంతు వారికిలేదు. చేలో శేలు పెట్టినట్లు, కూలీలమీద ప్రతాపం చూపినట్లు — రైతు బయటకూడా అరవగలిగితే, అతనికి వుపకారం జరుగుతుంది. కాని అందులో అతను అసమర్థుడు. పది రూపాయలు ఎక్కువ పెట్టి బ్లాక్ మార్కెట్‌లో కొనుక్కోవడం అతనికి సులభంగా వుంటుంది కాని; న్యాయమైన మార్గంలో పట్టుకొని దానికి శ్రమపడలేడు. వ్యాపారులు ఆయన అప్పులు చూపిన స్వశక్తి లేని సంస్థలు అసలు దిక్కాని, లేకుంటే రైతుకు మిగిలేది స్వల్పమే!

ఈసారి ఎరువుల పంపకంలో అధిక భాగం వ్యవసాయ శాఖద్వారా జరిగింది. ఆ శాఖనుండి ఎరువులు తీసుకోవడం రైతుకు ఒకశిక్షే అయింది! అది సకాలంలో పంపకం కానందువల్ల ఎప్పుడు వీని అవసరమో అది లక్ష్యం కానందువల్ల, అదను పోయిన తర్వాత ఇచ్చినందువల్ల గందరగోళమైంది; దుర్వినియోగానికి ఎక్కువ అవకాశం కలిగింది. వ్యవసాయ శాఖాధికార్లు పంపకం సక్రమంగా చేయాలనుకున్నవాళ్ళు గబ్బు పట్టారు; కొందరు డబ్బుచేసుకున్నారు. విస్తరణాధికార్లు ఈ వ్యాపారంలోపడి వ్యవసాయం సంగతే మరచిపోయారు. ఆ అధ్యాయం ఎట్లనో గడచిపోయింది.

ఎన్. జి. ఓ. లు, గజెటెడ్ అఫీసర్ల సమ్మెవల్ల గడ్డికంటే మెల్లనేలనుకోవలసిన వ్యవసాయశాఖ సరఫరాకూడా బంద్ అయిపోయింది. ఇక రైతుకు దిక్కేది? బ్లాక్ మార్కెట్టే! యూరియా బస్తా రూ 80 లకు సల్ఫేటు రూ 120 లకు కొనక తప్పడంలేదు. పైరు పెట్టినరైతు, ధర ఎంతైనా రసాయనిక ఎరువు కొని వేయకతప్పదు! అందునా, రబీసీజన్‌లో ఎరువులమీదనే పైరును పెంచుకోవలసిన అవసరం ఎక్కువగా వుంటుంది ఖరీఫ్‌లో కంటే, రబీలో సాగు విస్తీర్ణం తక్కువ. ఆ తక్కువ విస్తీర్ణానికే ఎరువులు దొరక్కపోతే, సరఫరా చేయలేకపోతే, ఎరువులకు బ్లాక్‌మార్కెట్టే మార్గమైతే, ప్రభుత్వమనేది ఎందుకో అర్థంకాదు. సక్రమంగా దొరకని ఎరువులు, బ్లాక్‌మార్కెట్‌లో పుష్కలంగా దొరుకుతున్నాయన్నా, బ్లాక్ మార్కెట్ ఓపెన్‌మార్కెట్‌గా నిర్భయంగా జరిగిపోతున్నదన్నా ప్రభుత్వం లేదనే అనుకోవాలి ఇప్పుడు ఉద్యమంవల్ల ప్రభుత్వ యంత్రాంగం స్తంభించి పోయిందనుకోండి, దానికి, పరిపాలన మామూలుగా జరుగుతున్నప్పుడుకూడా అంతే! ఈ పరిస్థితి నివారించగలిగేమార్గం లేదా? చక్కబరచేవాడు లేడా?

అసలేకొరత; ఆగింది, నిల్వలు తగ్గింది అన్నట్లు మొదలే అధ్వాన్నమైన కొరత, లోపభూయిష్టమైన పంపకపు పరిస్థితి పరిపాలనాస్తంభన, రవాణా బంద్ తోడైనాయి. బ్లాక్‌మార్కెట్‌లో కొన



లేక రైతు గిజగిజలాడుతుంటే, ఇదే అదననుకొని వ్యాపారస్థుడు విపరీతంగా దబ్బుదోచుకుంటున్నాడు. ఒక విషయం చూడండి— యూరియా, సల్ఫేట్లకు కొరతే కాని; కాంప్లెక్స్ ఎరువులు పుష్కలంగా దొరుకుతాయి. సాధారణంగా అవి నిర్ణీత ధరలకంటే తక్కువకు అమ్ముడుతాయి. ఎందువల్లనంటే— కాంప్లెక్స్ ఎరువులు సరఫరాచేసే కంపెనీలు యూరియాకూడా సప్లయిచేస్తాయి. యూరియా ఎక్కువధరకమ్ముకొని, కాంప్లెక్స్ ఎరువులను తక్కువ ధరలో వెలవుచ్చుకోవడం జరుగుతుంటుంది. కాని ఇప్పుడు ఆ కాంప్లెక్స్ ఎరువులకు కూడా ధర పెరిగినట్లుంది. ఇది వ్రాస్తున్న సమయంలో ఒక రైతు వచ్చి చెప్పాడు—'స్టార్‌ఫాస్' బస్తాకు 45 రూపాయలు తీసుకొని, 42 రూపాయలకు బిల్లు ఇచ్చారట. ఒక్క స్టార్‌ఫాస్‌కేకాదు, ఇతర కాంప్లెక్స్ ఎరువులకుకూడా ఇదే విధంగా ధర పెరిగినట్లుంది.

అదీగాక, మద్రాసు ఫెర్టిలైజర్సువారి ఎరువులు కొరతలేకుండావున్నాయి. అదృష్టంకొద్దీ వాళ్లఫ్యాక్టరీ మద్రాసులో వుండటంవల్ల వుత్పత్తికి ఆటంకం కలుగలేదు; సరఫరా ఆగిపోలేదు. కాని 28:28 ఎరువును తయారుచేసే కోరమండల్ ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీ విశాఖపట్టణంలో వున్నందువల్ల ఫ్యాక్టరీ మూతపడింది; రవాణా బంద్ అయినందువల్ల వున్న స్టాకూ విడుదలయ్యే అవకాశంలేదు దానిపట్ల రైతులకున్న మోజును, కొరతను ఆసరాచేసుకొని, వ్యాపారస్తులు కల్తీచేసి 28:28 అని, బస్తా రూ 72 లవంతున అమ్ముతున్నారట. వీరి అమ్మేదంతా కాంప్లెక్స్‌వున్నదట; దానికి అదే-28:28 ఒకటిగా నేవుంటాయట. బస్తామార్చి, నకిలీసరుకు చెలామణి చేస్తున్నారని పెద్దవుకారు.

ధృవపరచుకునే అవకాశం దొరకలేదు కాని, ఈ గందరగోళపు పరిస్థితుల్లోకూడా కొన్ని సమితులకు ఎరువుల కేటాయింపు జరుగుతున్నదని; అలా కేటాయింపుజరిగిన ఎరువులు కొన్నిచోట్ల అభిమానులకు మాత్రం పంపకం జరుగుతుండగా, కొన్నిచోట్ల బ్లాక్‌మార్కెట్‌కు చేరుతున్నవనే వదంతులు లేకపోలేదు. ఒకచోట బ్లాక్ మార్కెట్‌లో అమ్ముతున్న బ్లాక్ అధికారిపై ఆశాభంగం పొందిన ఒకరిద్దరు రైతులు తిరుగుబాటుచేయగా, వారికి కావలసిన ఎరువులు ఇచ్చి, వారినోరు మూయించడం జరిగిందని చెప్పుకుంటున్నారు. ధృవీకరించుకోడానికి, ఇటువంటివి రుజువుకావడం కష్టం. అంతేకి సమానంగా న్యాయంజరగవలసిన సమితుల్లో కూడా ఈ దుర్మార్గాలు జరిగితే, ఇక చేసేదేంది?

పెద్దవారికి, డబ్బున్నవారికి పలుకుబడిగలిగినవారికి బాధలేదు; వారు ఎక్కడైనా, ఎంతైనా కంట్రోలుధరకు సంపాయించుకోగలుగుతారు. కాని చిన్నరైతు, పేదరైతుకే రక్షణలేదు, దిక్కు లేదు. బ్లాక్ మార్కెట్‌కు బలికావడంతప్ప, అతనికి మరోమార్గం లేదు. ప్రభుత్వమనేది— పరిపాలన మామూలుగా సాగుతున్నప్పుడు సైతం—విఫలమైపోయింది. ప్రభుత్వంవల్ల అన్యాయం అరికట్టబడుతుందని, న్యాయం జరుగుతుందని ఆశించడం వెర్రెఅవుతుంది. అందని ప్రజలే చేసుకోవాలి; ఎరువుల విషయంలో పెద్ద రైతులే, చిన్నరైతులే పూనుకోవాలి. అప్పుడుకాని పరిస్థితులు చక్కబడవు. దానికి రైతులు సంసిద్ధం కావడం అవసరం.

ప్రస్తుతం జరగాల్సిన విషయాన్ని గూర్చి కలెక్టరుగారు ఆలోచించాలి వ్యవసాయాభివృద్ధి ఉత్పత్తి ప్రాతిపదికగా ఎరువులు మూలుగుతున్నాయి. సమ్మెవల్ల గోడౌన్ల తాళాలు తీసేవారులేరు. రబీసీజన్ ముమ్మరంగా ప్రారంభమయింది డిపార్టుమెంటు వద్దవున్న ఎరువులు జిల్లామార్కెటింగు సొసైటీద్వారా అమ్మించవచ్చు; అంతకంటే అర్హమైన సంస్థ ప్రస్తుతం అందుబాటులేదు. అంతకంటే ఉత్తమమైనమార్గం మరేదైనా వున్నదనుకుంటే, ఆ మార్గాన్నే అవలంబించవచ్చు. మార్గం ఏదైనా, రైతుకు అందించుటకు తక్షణం చర్యలు తీసుకోవాలి. సీజన్ దాటిన తర్వాత విడుదలచేసే ఎరువులు పొలాలకు కాకుండా, నేరుగా చీకటి మార్కెట్‌కు చేరుతాయనే వాస్తవాన్ని గుర్తించాలి!

---

## స్థలం అమ్మకం

నెల్లూరు వార్డు 5, డోరు నెం. 406 ఉస్మాన్‌సాహెబ్ పేటలోగల 125 అంకణముల స్థలం అమ్మబడును. మురికికాలువలు దుర్వాసనలేని ఆరోగ్యముగలిగిన ప్రదేశం ఉద్యానవనం, చల్లనిగాలి, ప్రక్కన బస్సులపెద్ద రోడ్లకు, వ్యాపార గోడౌనులకు, ప్రయివేటు స్కూళ్ళకు అనువైనది. రిజిస్టరు ఆఫీసులు, పెద్ద ఆఫీసర్లకు, ఇతరులకు వుపయోగపడును.

పాత గట్టి ఇటుకరాళ్లు 1000 ఖరీదు రూ. 20 లు. వివరములకు:

పి. శ్రీనివాసప్రభు,
జయభారతి ఎంపోరియం(ప్రభు అండ్ కో)
(వినాయకసినిమా యెదుట) నెల్లూరు.

---

## పైరుకుతగిన పంటలేదు!

అబ్బ! మొలగొలుకు ఈయేడు బ్రహ్మాండంగా వున్నది అన్నారు అందరూ. పైరు నేత్రానందంగానే వుండినది. కాని ఫలితాలనుగూర్చి ఇప్పుడు వింటుంటే బ్రహ్మాండమేమీ కనపడడంలేదు; సాదాగానేవుంది. అయితే మువ్వందములు ఎక్కువగానే అవుతున్నాయి. రెండుపుట్లు అనేది మొలగొలుకు సంబంధించి అద్భుతమైన ఫలితం కానేకాదు.

వెనుకొక్కవేసిన ఐ. ఆర్. 20 పైర్లు సాధారణంగా బాగున్నాయంటున్నారు. మామూలు కృషికి రెండుపుట్లు పండవచ్చునంటున్నారు.

---

# శివారెడ్డి పద్యాలు

### ప్రత్యేకాంధ్ర-ఇందిరాగాంధి

పెద్దామంటా, మేము పెదకాము వరకాము
అవసరంల నీకు అవిషయము,
వంచిపెట్టి తీర్చిపోరెయ్యి ప్రత్యేక
అంశ్య, ఇందిరమ్మ! అంతమటుకె!

ఉగ్గపట్టినాము వుపవాసము ల్లాము;
అరవదరవ రైళ్ళు ఆపినాము,
రైలుయాంధ్ర్యయుంచు రైకొట్టుచున్నాము
వెను కాదటనవు అర్థినవు!

ఆఫీసర్లు మాకు అత్మబంధువులైరి,
పైనకాంగ్రెసోరు వుండ్రుపూకు,
ఎన్నివోలు కాము ఎప్పుడూమావాళ్లె
అగిపొద్దిబంచి అలొదించు!

పట్టుబట్టినావు పంతానికొచ్చావు
కత్తి కట్టినావు, కరపొతె
మాటపలుకులేదు, మాది మాకిమంటె
తప్పే? ఇందిరమ్మ! చెప్పుకల్లి!

అస్తనంటె రాష్ట్ర మిత్తకించిపోరెయ్యి
కాదనంటె చెప్పు ఖచ్చితంగ,
నానబెట్టి నీళ్ళనమిలి లాభంలేదు
మూడుకోట్ల ప్రజలు మద్దుకోర్కె!

ఆశదూడ అంటె ఆపేక్షనీవన్న
కాంగ్రెసన్న మాకు కలమకల్కి
నీకు దగ్గిరోడు నీవాడు తెలగోడు
అతమాలులోడు అమ్మగారు!

నాకుదెలుసు నవ్యసవనితములముద్ద
మన వ్యథా. మనసు, మాటపెలుసు,
పంటియుద్ధు ఆంధ్ర పండింది మీనోము
కొంతవరకు, వుంది కొద్దిగానె!

### ఎంత తీర్పు

విజయనగరమంపు విద్యార్థికూటాలు
పెద్దతలలకెసురు పెట్టినాయి
వేయిగతుల సభలో వెలుగత్తిదాటాయి
ఎంతనేర్పు వచ్చె! ఎంతతీర్పు!

తింపిమానుకొని తెన్నేటి, లచ్చన్న
వావులటలతెరి వగ్గవడితె
పట్టుబడితెకప్ప ప్రత్యేకరాష్ట్రమ్ము
ఇచ్చవంట తంట ఇందిరమ్మ

వేయేళ్ళ వర్థిల డి!
నా యాయుసు బోసుకోని నాయనలారా?
న్యాయము యీ మీకోరిక
ఖాయమైతె తేలిపొద్ది కాయావండో!

అయ్యదగ్గిర తీర్పె యిద్దారు, మెచ్చారు
తెలుగు కళలు, పెద్దతలలు గ్రాస్త
నష్టె వగ్గపట్టి వస్తె ప్రత్యేకాంధ్ర
ఎక్కగద్దె రాజ్యమేలెదెవరు?

### ఆంధ్రసేన

ఆంధ్రసేనపేర ఆరుగెంది సింహాలు
పందలాది పొయినవాటపేమొ
బ్లాకరులపోగ గర్జింపొయ్యాయి
ఎంతపూటు! అబ్బ ఏమిహీటు

జరిగితెలుసుకోల అమ్మాయి ఎవరైంది
ఎక్కడైంది నేను, పుక్కపిడుగు
వచ్చి స్టేజిపైకి నదగళ్ళురిపించె!
కత్తిసాము చేసి కలతనిచె!

అడగూడరొక్క అడుగుముందుకవేస్తె
కదపదాటి తాను కదిలివస్తె
ఆసవదలుకోని మీపాలరాయుళ్ళు
మూలకాగుతారు ముసుగుపెట్టి!

---

## ఎవర్ని అడగాలి?

**నేతి శివరామశర్మ**

ఎవరి అడగాలి
ఏమని అడగాలి?
నీతి, ధర్మం
నడివీధుల్లో అమ్ముతేరోజూ
కంటే చేసును
కలికించేరోజున
ఎవర్ని అడగాలి?
పగల్లా సెగలకగిలి
పొద్దుకూకిన తర్వాత
వెలుగుల్లాగి
చీకటి
పాపాన్ని సెమరువేసేరోజున
ఏమని అడగాలి?
నవ్వి నవ్వించి
నమ్మినోళ్ళను నట్టేట్లోముంచే
నంగనాచులమధ్య
న్యాయం నలిగిపోయేరోజున
ఎవర్ని అడగాలి?
శాంతికి సమాధికట్టి
మారణాస్త్రాలకు
పచ్చతోరణాలుగట్టి
వ్యక్తుల విలయతాండవం
చేసేరోజు— ఎవర్ని అడగాలి?
ఎప్పుడాగుతుంది ఆకలి— మరి
ఎప్పుడొస్తుంది శాంతి?

---

## రైలుచార్జీల హెచ్చింపు!

రైలుచార్జీలు, రవాణారేట్లు హెచ్చింపు జరుగుతున్నది. పైక్లాసులకు 10 శాతం పెరుగుతుంది క్రమేణా పైతరగతుల రైలుప్రయాణం విమానయానంతో సమానము చేయడం ప్రభుత్వోద్దేశ్యమట. మూడవతరగతి ప్రయాణీకుల చార్జీలు ఐదుపైసల నుండి 20 పైసల వరకు దూరాన్నిబట్టి పెరుగుతుంది. ఎక్స్‌ప్రెస్ రైళ్ళలో ఒక్కొక టిక్కెట్‌మీద హెచ్చుపు 15 పైసల నుండి 25 పైసల వరకు వుంటుంది.

1973-74 రైల్వేల ఆదాయం అంచనా 1264 కోట్ల 35 లక్షలు; ఖర్చులుపోను మిగులు 25 కోట్ల 1 లక్ష.

---

# పంచాంగం

### భవితవ్యం

మండల తారాగ్రహములు రాహుకేతు మధ్య యిమిడియున్నాయి. ఇది కాలసర్పదోషముగాన ప్రపంచ దేశములు పరస్పరము ఈర్ష్యాసూయ కార్పణ్య ఇక్కట్లు వలన వర్తమాన భవిష్యత్ సకల సమస్యలతో సుఖశాంతి యుండదు.

### శుక్రమౌఢ్యము

73 ఫిబ్రవరి 26 తేదీ పూర్వదిశ శుక్రాస్తమయం శుక్రమౌఢ్యం.

### చాతుర్గ్రహకూటం

73 మార్చి 3, 4, 5 తేదీలలో కుంభరాశిన రవి, చంద్ర, బుధ, శుక్ర చాతుర్గ్రహకూటం

### ఫిబ్రవరి తిథులు

| | | | | |
|---|---|---|---|---|
| 24 శని | సప్తమి | రా. | 7-39 | గం.వ. |
| 25 ఆది | అష్టమి | రా. | 9-33 | ,, |
| 26 సోమ | నవమి | రా. | 11-28 | ,, |
| 27 మంగళ | దశమి | రా. | 1-20 | ,, |
| 28 బుధ | ఏకాదశి | రా. | 2-59 | ,, |

### మార్చి తిథులు

| | | | | |
|---|---|---|---|---|
| 1 గురు | ద్వాదశి | తె. | 4-19 | ,, |
| 2 శుక్ర | త్రయోదశి | తె. | 5-15 | ,, |

### మహాశివరాత్రి

మార్చి 3 తేది శనివారం మహాశివరాత్రి.

—నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి

### చార్లీచాప్లిన్‌తో పోల్చదగినవారు

# స్వర్గీయ వై. వి. రావు

'వై. వి. రావు చనిపోయాడు'

'ఏ వై. వి. రావు?' – ఈ తరంవారి ప్రశ్న.

'చనిపోయాడా పాపం! ఎంతగొప్ప కళాకారుడండీ! మన నెల్లూరికి గర్వకారణమనదగిన కళాకారుడు కదా!' – అంటాడు వెనుకటి తరానికి చెందిన కళాభిమాని.

ఈ తరానికి ఎవరో తెలియని వై. వి. రావు, వెనుకటి తరానికి గర్వకారణమైన వై. వి. రావు నిశ్శబ్దంగా, నిరాడంబరంగా వెళ్లిపోయాడు. సంతాపసభల్లేవు, సానుభూతి వచనాల్లేవు, నివాళులర్పించడంలేదు, చివరికి పత్రికల్లో వార్తకైనా నోచుకోకుండా వెళ్ళిపోయాడు!

ముప్ఫయియేళ్ళ క్రితం తెలుగు చలనచిత్రాకాశంపై తళతళ మెరసిన ఒక ధృవతార 'Unsung, unwept and unhonoured' గా రాలిపోయింది.

1941 లోనో 42 లోనో నెల్లూరులో నాటక కళాభిమానులు, కళాపోషకులు కలిసి వై. వి. రావును బ్రహ్మాండంగా సన్మానించారు. టౌన్‌హాల్లో జరిగిన ఆ సన్మానసభలో ప్రసంగిస్తూ శ్రీ మద్దూరు కోదండరామరెడ్డి, వై. వి. రావును చార్లీచాప్లిన్‌తో పోల్చారట. ఈ పోలిక పొగడ్తకోసం చేసిందికాదు; అతిశయోక్తితో పట్టించిందికాదు; 'అభినవ' బిరుదులపై వున్న మోజుతో అన్నదికాదు – వై. వి. రావు తెలుగు చిత్రరంగానికొక చార్లీచాప్లిన్.

చార్లీచాప్లిన్ బహుముఖ ప్రజ్ఞాశాలి. ఆయన మహానటుడు, ఉత్తమోత్తమ దర్శకుడు, ప్రతిభాశాలి అయిన సంగీతకారుడు, స్క్రిప్టు రచయిత. ఆయనకు సినిమా కళలో ప్రావీణ్యంలేని శాఖలేదు. వై. వి. రావుకూడా అంతే. ఒకే అంతమాత్రానే చార్లీచాప్లిన్‌తో సమానమైన ప్రతిభకల్గినవాడా వై.వి. రావు?– అంటే, కాదు. కళాకారుడుగా చాప్లిన్‌స్థాయిని వై. వి. రావు ఎప్పుడూ అందుకోలేదు. కాని ఈ పోలిక సినిమాప్రక్రియలోని వివిధ శాఖల్లో వై. వి. రావుకు వున్న ప్రతిభవరకే.

వై. వి. రావు నటుడు. సినిమానటుడే కాదు, రంగస్థల నటుడుకూడా. కళాప్రపూర్ణ వేదము వేంకట్రాయశాస్త్రి శిష్యపరంపరలో వై. వి. ఒకడు. ఆయన 'ప్రతాపరుద్రీయం', 'బొబ్బిలి' నాటకాల్లో వై.వి. ప్రధాన పాత్రలు ధరించేవాడు. 'బొబ్బిలి'లో రంగారావు పాత్ర కాయనది పెట్టిందిపేరు. వేదంవారి బడిలో ఓనమాలు దిద్దుకొన్నవాడు గనకనే, 'ఆంధ్రనాటక సమాజం'లో ఆటలు నేర్చుకొన్నాడు గనకనే నటుడుగా ఆయన అందుకొని శిఖరాల్లేవనిపించుకొన్నాడు.

సాహసం కల్గిన యువకులకు ఆనాడు బొంబాయి ఒక మధుర స్వప్నం. ఆ కల్లో



తేలియాడిన వై. వి. రావు ఇంట్లో చెప్పకుండా, ఎవ్వరికీ తెలియకుండా బొంబాయి చెక్కేశాడు. అక్కడ సినిమాల్లో చేరడానికి నానా తంటాలుపడ్డాడు; కాళ్ళరిగేట్లు తిరిగాడు. చివరికి ఆయన పంట పండింది. భారతీయ చలనచిత్ర రంగానికి ఆదిపురుషుడు ఫాల్కే వై. వి. రావును ఆదరించాడు. ఫాల్కే చిత్రం 'గుల్‌బదాన్'లో వై. వి. రావు నటించాడు. నటిస్తూనే అన్ని శాఖల్లోనూ తర్ఫీదు పొందాడు. లైట్‌బాయి దగ్గరనుండి, దర్శకత్వ శాఖవరకు అన్నిటా తలదూర్చాడు. ఊర్కే తలదూర్చడమేగాదు; శ్రద్ధతో ప్రతి చిన్నపనీ నేర్చుకొన్నాడు. అన్నీ సర్వాంకషంగా అర్థం చేసుకొన్నాడు.

ఇంతలో జబ్బుచేసింది, నెల్లూరుకు వచ్చేశాడు. అప్పుడాయన వయస్సు 25 ఏళ్లు. ఇక సినిమాలలోకి పోనంటే మందిస్తానన్నారు శ్యామయ్యంగారు. బుద్ధిమంతుడులాగా తలూపాడు.

జబ్బు నయంకాగానే మళ్లీ బొంబాయి [illegible] ప్రయాణమయ్యాడు. ఈసారి నటుడు దర్శకుడయ్యాడు. 'హరిమాయ'కు దర్శకత్వం వహించాడు.

1935, ఆప్రాంతాల్లో వై. వి. రావు మద్రాసు చేరాడు. అప్పుడు తెలుగు సినిమారంగంలో హెచ్.ఎం. రెడ్డి పెద్దపీటవేసుకొని కూర్చొనివున్నాడు. నటుల్లో చిత్తూరు నాగయ్య వెలిగిపోతున్నాడు. సి.హెచ్. నారాయణరావు అప్పుడప్పుడే వెలుగులోకి వస్తున్నాడు. బొంబాయి అనుభవం పెట్టుబడిగా వై. వి. రావు రంగంలో దిగాడు. తెలుగులో 'భామాపరిణయం' తీశాడు. అందులో ఆయన సోదరుడు, గూడూరు లాయరు స్వర్గీయ వై. హనుమంతరావు నటించాడు. ఆచిత్రం వై. వి. రావుకు పేరు తీసుకరాలేదు.

వై. వి. రావుకు గుర్తింపు వచ్చింది 'మళ్ళీపెళ్లి'తో! విధవావివాహ సమస్యను ఇతివృత్తంగా తీసుకొని నిర్మించిన ఆచిత్రంలో హీరో వై. వి. రావే. నాయిక కాంచనమాల. నిర్మాతగా, దర్శకుడుగా ఆయనకు గొప్పపేరు తెచ్చిందా చిత్రం. దాని తర్వాతనే నెల్లూరు ఆయన్ను సన్మానించింది.

'మళ్ళీపెళ్ళి' తర్వాత 'విశ్వమోహిని' తీశాడు. పేరువింటే జానపద చిత్రమనిపిస్తుంది కాని, అది సాంఘికం. సినిమా నిర్మాతలమీద సున్నితమైన సెటైర్ పెట్టాడందులో.

వై. వి. రావు పేరు మోగిపోయింది 'తాసిల్దారు'తో. అందులో హీరో నారాయణరావు. హీరోయిన్ భానుమతి, వై.వి. రావు విలన్‌గా నటించాడు. అందులోని ఒక సన్నివేశం యింకా చాలామందికి గుర్తుంది. తాసిల్దారు వద్ద ఒక వంటవాడు వాడొకరోజు దోసె తెచ్చిస్తాడు తాసిల్దారుకు. అందులో ఈగ వుంటుంది. 'ఏమిట్రా యిందులో ఈగ వుంది?' అంటాడు తాసిల్దారు. అందుకా వంటవాడు 'ఇంత చిన్నదోసెలో ఈగ కాక ఏనుగు వస్తుందా?' అంటాడు. ఆ వంటవాడుగా నటించింది నెల్లూరు నాటకరంగ ప్రముఖుడు నటేశం.

వై. వి. రావు తెలుగులోనే కాదు; తమిళం, మరాఠీల్లోనూ చిత్రాలు తీశాడు. కాంతా అప్టేతో 'సావిత్రి' నిర్మించాడు. అశ్వత్థమ్మతో తమిళంలో 'చింతామణి' తీశాడు. ఆచిత్రం సంవత్సరం రోజులాడిందట.

చిన్న నటుడుగా సినిమా జీవితం ప్రారంభించిన వై. వి. రావు అన్ని రంగాల్లోనూ ప్రవీణుడనిపించుకొన్నాడు. చక్కగా కథ అల్లుకొనేవాడు, బలమైన సన్నివేశాలతో స్క్రిప్టు తయారుచేసుకొనేవాడు, స్వయంగా స్క్రిప్టే వ్రాసుకొనేవాడు. తన చిత్రాల్లో నటించడమేగాక, దర్శకత్వంకూడా చేసేవాడు. కెమెరా [illegible] ప్లాన్లన్నీ స్పష్టంగా ఆలోచించి వేసుకొన్నాడు. నామమాత్రం ఎవర్నో ఛాయాగ్రాహకుడుగా పెట్టుకొని, తానే దర్శకత్వం వహించేవాడు. ఎడిటింగ్‌కూడా సమగ్రంగా తెలుసు. సన్నివేశాలను ఊహించుకొని, ఆ ధోరణికి రూపకల్పన చేయడంలో తనకు తానే సాటి అనిపించుకొన్నాడు. ఆ రోజుల్లో అన్నిశాఖల్లోనూ ప్రతిభ గల్గినవాడు వై.వి. రావు ఒక్కడే! అందువల్లనే ఆయన్ను చార్లీచాప్లిన్‌తో పోల్చడం సమంజసమైంది, సరిపోయింది.

ఈ రోజుల్లో దర్శకత్వం మరీ నీళ్ళ మజ్జిగైపోయింది. స్క్రీన్‌ప్లే [illegible]

—తరువాత 6వ పేజీలో

## 'నాగరహావు'లో శోభన్‌బాబు- హతోస్మి!

రెండువారాల క్రితం ఈ శీర్షికలో కన్నడ చిత్రం 'నాగరహావు' మీద సమీక్ష చదివారు. ఆ చిత్రాన్ని ఎం. ఎస్. రెడ్డి 'కోడెనాగు' అనే పేరుతో తెలుగులో నిర్మించబోతున్నారు. అందులో ప్రధానపాత్ర–రామాచారి– ధరించడానికి కొత్త నటుడు కావాలని పత్రికల్లో ప్రకటనలిచ్చారు. హెచ్చుతక్కువ 400 మంది అప్లికేషన్లు పంపుకొన్నారట. కాని ఆ నూరుమందిలో ఒక్కరైనా ఆపాత్రకు సరిపోయేవారు దొరకలేదట. చివరికి శోభన్‌బాబును ఆ పాత్రకు ఎన్నుకొన్నారట. హతోస్మి!

రామాచారి 18 ఏళ్ల యువకుడు. ఎంతచిన్న అవమానం జరిగినా ఆవేశంతో ఊగిపోతాడు. ముందూ వెనకా ఆలోచించకుండా ప్రవర్తించే మొరటుమనిషి. మనస్సు నిర్మలం. తలబిరుసు లెక్కచేయని మనస్తత్వం. అతన్ని చూస్తేనే ఊరంతటికీ హడల్. అనుకొన్నది అనేస్తాడు, చేసేస్తాడు.

ఇలాంటి పాత్రకు శోభన్‌బాబుకు చుక్కెదురు. శోభన్‌బాబు మంచి నటుడే; కాని ఆ పాత్రకు తగినవాడుకాడు. అతని గొంతులో స్పష్టతలేదు; కళ్లలో భావప్రకటన [illegible]. '[illegible]' లాంటి పాత్రలకు, 'బుద్ధిమంతుడైన రాముడు' పాత్రలకు శోభన్‌బాబు సరిపోతాడు. కాని రామాచారి పాత్రకు శోభన్‌ను ఎన్నుకోవడం ఘోరం. తెలుగు దేశంలో అంత మాత్రం యువకుడు దొరక్కపోవడం మహాఘోరం. ఎవరూ దొరక్కపోతే ఆ కన్నడ నటుడు విష్ణువర్ధన్ చేతనే చేయించినా బాగుండును. కాకపోతే చంద్రమోహన్ కొంతవరకు సరిపోవచ్చు. దాదాపు అట్లాంటి పాత్రనే 'రంగులరాట్నం'లో ధరించాడు.

ఎం. ఎస్. రెడ్డిగారూ! మీరు కావాలంటే శోభన్‌బాబుతో ఏ రామాయణమో, ఏ కథైనా ప్రేమాయణమో తీసుకోండి. కాని 'నాగరహావు' మాత్రం వద్దు. ఆ గొప్ప చిత్రాన్ని ఖూనీ చేయవద్దు. పాత్రనుబట్టి నటుణ్ణి ఎన్నుకోవాలికాని, నటుణ్ణిబట్టి పాత్రలను దిద్దుకోవడం అన్యాయం. కన్నడ రచయిత తా. రా. సుబ్బారావుకు అన్యాయం చేయడమౌతుంది!

# సినిమా వార్తలు, విశేషాలు

### నిరాహారదీక్షలు

ప్రత్యేకాంధ్రోద్యమం సినిమారంగంలో ముందెన్నడూ ఎరుగనంతటి సంచలనాన్ని రేకెత్తించింది. మొదటిమొదట నిర్లిప్తంగా, నిమ్మకు నీరెత్తినట్టుండిన సినీనటులు ఇప్పుడు ఆంధ్రోద్యమంలో తలమునకలౌతున్నారు.

18 తేది పానగల్ పార్కు ఎదురుగా నిరాహార దీక్షాశిబిరం నెలకొల్పి కృష్ణ, విజయనిర్మల, జగ్గారావు వగైరాలు 24 గంటలు దీక్షకు కూచున్నారు. ఇది తెలుగు సినిమారంగంలో అపూర్వమైన సంఘటన.

ఆంధ్రదేశంలో ఏవిపత్తు సంభవించినా తెలుగు సినిమారంగం ముందుకొచ్చి తనవంతు సహాయం అందిస్తుంది. కరువుకాటకాలు వచ్చినా, వెల్లువలు వరదలు ముంచినా కళాకారులు విరాళాలు ప్రోగుచేసి ఆదుకొంటున్నారు. 'జై ఆంధ్ర' ఉద్యమంలో కూడా నిర్మాతలు, దర్శకులు, నటీనటులు తమ కర్తవ్యాన్ని నిర్వహించారు. లక్షలకు లక్షలు విరాళాలు వసూలుచేసి యిచ్చారు.

అంతటితో తమ పని పూర్తయినట్టు భావించకుండా, యిప్పుడు కళాకారులు యింకొక ముందడుగువేసి తామే ఉద్యమకారులయ్యారు. సినిమావారు నిరాహార దీక్షలకు పూనుకోవడం యింతకుముందెప్పుడూ జరగలేదు. 'ప్రత్యేకాంధ్ర దీక్షా సమితి' అని ఒక సంఘాన్ని ఏర్పర్చారు. శ్రీ జగ్గయ్య దానికి అధ్యక్షుడు. జగ్గయ్య రాజకీయవాది, రాజకీయ సిద్ధాంతాలను కూలంకషంగా అవగాహనం చేసుకొన్న మేధావి. ఇటీవల ఆయన ప్రత్యక్ష రాజకీయాల్లో లేకపోయినా యిప్పుడు ఉద్యమానికి ఉత్తేజం యిస్తున్నాడు. ప్రత్యేకాంధ్ర ఏర్పాటును ప్రకటన యిచ్చిన మొట్టమొదటి కళాకారుడు జగ్గయ్య. తర్వాత కృష్ణ 'జై ఆంధ్ర' అన్నాడు.

కృష్ణలో చొరవ వుంది. కాలానుగుణ్యంగా నడచుకోగల ఆలోచనవుంది. దీక్షాశిబిరాన్ని కృష్ణ ప్రారంభించాడు. ఈ శిబిరం వారంరోజులపాటు నడుస్తుందట. మద్రాసులో మరికొన్ని కేంద్రాలకూడా శిబిరాలు ఏర్పాటు చేయబోతారట. ప్రత్యేకాంధ్ర దీక్షాసమితికి దర్శకుడు పేకేటి శివరాం కన్వీనరు.

ప్రత్యేకాంధ్రోద్యమ నాయకులు బి. వి. సుబ్బారెడ్డి, తెన్నేటి విశ్వనాథం, గౌతు లచ్చన్న వగైరాలు దీక్షాశిబిరం వద్దకు రావడం మరింత ఉత్తేజాన్నిచ్చింది.

### హిందీలో "ప్రేమనగర్"

తెలుగులో విజయవంతమైన చిత్రాలు హిందీలో కనకవర్షం కురిపించాయి. నాగిరెడ్డి, ఎల్. వి. ప్రసాద్ తెలుగు చిత్రాలను హిందీలో పునర్నిర్మించి అఖండ విజయం పొందారు. సురేష్‌మూవీస్ వారి 'ప్రేమనగర్'ను విజయా నాగిరెడ్డి హిందీలో నిర్మించబోతున్నారు. కె. యస్. ప్రకాశరావే దర్శకత్వం వహిస్తారు. నాగేశ్వరరావు పాత్రను రాజేష్‌ఖన్నా, వాణిశ్రీ పాత్రను హేమమాలిని ధరిస్తారు. ఇద్దరికీ యీ చిత్రం పరీక్ష.

### తెలుగులో "దుష్మన్"

కొత్త యితివృత్తాన్ని ఎన్నుకోవడం, దానికి తగిన కథను అల్లుకోవడం, సన్నివేశాలను సమకూర్చుకోవడం శ్రమతోకూడిన పనిగదా! తీరా అది అయినా హిట్టవుతుందో లేదో అనే అనుమానం! హిట్టయిన విజయవంతమైన రెడీమేడ్‌గా అంత రిస్కు తీసుకోవడమెందుకు? – సాధారణంగా మన నిర్మాతలలో ఈ వైఖరి కనిపిస్తుంది. అందువల్లనే అనువాదచిత్రాలు యెక్కువగా వస్తుంటాయి.

హిందీ, తమిళభాషల్లో బాగా డబ్బు చేసుకొన్న 'దుష్మన్'ను బాలాజీచిత్రవారు తెలుగులోకి అనువదిస్తున్నారు. చిత్రంలో యెక్కువభాగం ఔట్‌డోరులో, హైదరాబాదుసమీపంలో గండికోటవద్ద, చిత్రీకరించబడుతుంది. తమిళచిత్రంలో నటించిన షావుకారు జానకి ఇందులోనూ నటిస్తుంది. సంగీతం మహదేవన్. మాటలు బొల్లిముంత శివరామకృష్ణ. పాటలు సి. నారాయణరెడ్డి, దాశరథి. దర్శకుడు జి. కృష్ణ.

### పూలమాల

'భాగ్యరేఖ' వగైరా చిత్రాలు నిర్మించిన నెల్లూరీయుడు పొన్నలూరు వసంతకుమారరెడ్డి మళ్లీ చిత్రనిర్మాణం ప్రారంభించాడు. విజయసారథి పిక్చర్స్ పతాకం కింద తీయబోయే ఆ చిత్రంపేరు 'పూలమాల'. నిర్మాత, దర్శకుడు వసంతకుమారరెడ్డి. శారద స్టూడియోలో 7 తేదిన షూటింగ్ ప్రారంభమైంది. కృష్ణంరాజు, చంద్రకళ, నాగభూషణం నటిస్తున్నారు. నాగభూషణం యిందులో ద్విపాత్రాభినయం చేస్తాడట.

పాటలు వసంతకుమారరెడ్డే వ్రాస్తున్నాడు. సంగీతం ఘంటసాల పామర్తి.

### సావిత్రి చిత్రం

నటిగా తనకుతానే సాటి అనిపించుకొని, దర్శకురాలిగా చెప్పుకొన్న సావిత్రి తనపేరిట నెలకొల్పిన సంస్థ తెలుగు, తమిళంలో తీయబోయే చిత్రంలో ముఖ్య పాత్ర ధరిస్తుంది. ఆమె కుమారుడు సతీష్ ద్విపాత్రాభినయం చేస్తాడట. సంగీతం కోదండపాణి. ఇటీవల విజయాగార్డెన్స్‌లో సుశీల పాడిన పాటను రికార్డుచేశారు. దర్శకుడు బి. వి. ప్రసాద్.

### "శారద" లో శారద

అన్నపూర్ణా సినీఎంటర్‌ప్రైజెస్ వారి 'శారద'లో శారద నాయిక భూమిక ధరిస్తుంది. ఈ చిత్రం ఎక్కువభాగం రాజమండ్రివద్ద ఔట్‌డోర్‌లో చిత్రీకరించబడ్తుంది. శోభన్‌బాబు, జయంతి, సత్యనారాయణ, రాజబాబు వగైరాలు నటిస్తున్న ఈ చిత్రానికి దర్శకుడు కె. విశ్వనాథ్.

### హిందీలో "సెక్స్ పాపన్న"

జగ్గయ్య చిత్రం 'సెక్స్ పాపన్న' హిందీకి 'సెక్స్ రేఖా' అనే పేరుతో డబ్ చేయబడుతుంది.

# ఉద్యమ వార్తలు

## కావలిలో కొండపనాయుడు అరెస్టు

### ఉద్యమంలోలేని ఉద్యోగులకు కాఫీలో స్లీపింగ్‌డోస్ ఇవ్వండి!

—కావలిలో శ్రీమతి దమయంతి

### విప్లవంద్వారా ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకొంటాం!

—గూడూరులో శ్రీ వెంకటరామరెడ్డి

### కావలి అరెస్టులు

19 తేది బంద్ ప్రశాంతంగా జరిగింది. ఆరోజు పోలీస్‌స్టేషన్ ముందు 36 మంది పికెటింగ్‌చేసి అరెస్టయ్యారు; వారందరు సాయంకాలం విడుదల గావించబడినారు. 20 తేదీ పికెటింగ్ చేసిన 37 మందికి 5 రోజులు శిక్ష విధించబడింది. 21 తేది ఆర్. డి. ఓ. ఆఫీసు ముందు పికెటింగ్ చేసినవారిలో 11 మంది పోలీసు వ్యానులోకి తీసుకోబడ్డారు. వారిలో కావలి నాయకుడు టి. కొండపనాయుడు, మాజీ ఎం. ఎల్. ఎ. టి. సుబ్బానాయుడు, మాజీ మునిసిపల్ ఛైర్మన్ తోట రామమూర్తి, మాజీ సమితి ప్రెసిడెంటు కె. అయ్యపరెడ్డి, లాయరు దిల్లర చలపతిరావు, నూనె సుబ్రహ్మణ్యం, కామేశ్వరరావు (ఎన్. జి. ఓ.), అచ్చయ్య (ఎన్. జి. ఓ.) కుమారస్వామి (ఉపాధ్యాయ ప్రెసిడెంట్) ప్రభృతులున్నారు. 21 తేది అరెస్టయినవారు ఆ సాయంత్రమే విడిపించబడినారు.

ఈ పికెటింగుల్లో అంతకు ముందు కోటారెడ్డి చంద్రమోహనరెడ్డి, సుబ్బారెడ్డి, నెల్లూరు హరి వగైరాలుకూడా అరెస్టు గావింపబడినారు.

వారంట్లువున్న ఎస్. నజీర్ అహమ్మద్, కోనూరు రమణయ్యగారలు కోర్టులో హాజరుకాగా, బెయిల్‌మీద విడుదల చేయబడినారు. వారు రోజూ పోలీస్‌స్టేషన్‌కు హాజరుకావాలని షరతు విధించబడింది. కోర్టు వాయిదా 26 తేది వుంది.

• • •

ట్రెజరీలోని షెడ్ ఉద్యోగులను అపహరించారనే నేరంలో ముద్దాయి అయిన శ్రీ సుందరమూర్తికి నెల్లూరు కన్డిషనల్ బెయిల్ ఇవ్వబడింది; మరో ముద్దాయి శ్రీమతి రేబాల దమయంతి తనకు తానుగా 15 తేది కావలి కోర్టుకు హాజరుకాగా, జామీనుమీద విడుదల చేయబడింది.

ఆ సాయంత్రం శిబిరంవద్ద శ్రీ కొండపనాయుడు అధ్యక్షతన సభ జరిగింది. సభలో 'జమీన్‌రైతు'లోని దానిని గూర్చి దమయంతి గారిని ప్రశ్నించారు. దానితో తనకేమీ సంబంధం లేదని చెప్తూ, ఆమె; రమణయ్య, రాఘవయ్య, గోపాలరెడ్డి గార్ల ఫోటోలు వేయడం తమ కోపానికి కారణమైనట్లు విద్యార్థులెవరో తనతో చెప్పినట్లు ఆమె చెప్పింది. టి.డి. నెల్లూరు స్త్రీల జాగృతి అన్న విషయాన్ని ప్రస్తావిస్తూ, కొందరి విషయంలో తానామాట అన్నది నిజమేనని ఒప్పుకుంటూ, ఏదో ఆవేశంలో ఎక్కువ అన్నమాటలు 'జమీన్ రైతు'లో ప్రస్తావించాల్నా అని దమయంతి అన్నది. బెజవాడ గోపాలరెడ్డిగారి ప్రస్తావన తెచ్చి ఆయనైనా సరే, ఆయన తాతయినా సరే ఉద్యమానికి అడ్డు తగులుతలేరని అన్నది ఆమె. ఉద్యమంలో చేరని ఉద్యోగుల భార్యలు తమ భర్తలకు కాఫీలో స్లీపింగ్ డోస్ కలిపి యిచ్చి ఒకరోజైనా సరే వారికి హాజరు కాకుండా చూడాలని ఆమె స్త్రీలను కోరింది.

• • •

13 తేది కూడా కావలి టౌన్ నూటికినూరు పాళ్ళు బంద్ అయిపోయింది. సాయంత్రం అయిదు లాంతర్ల వద్దనుండి ఆర్. డి. ఓ. ఆఫీసువరకు పెద్ద ఉత్సవం జరిగింది. 'వద్దురబాబు ఈ రకరాజ్యం' అనే నినాదాలు నాలుగుదిక్కులా ప్రతిధ్వనించాయి. సభ అవరణంలో వేలాది ప్రజలు పాల్గొన్న సభలో రాష్ట్ర ఆంధ్రసేనాధ్యక్షుడు పాదాల టానకిరాం, ఉప్పు పాటి రామకృష్ణ, కుమారి సమత, కుమారి జయశ్రీ, బేబీ విజయ, నెల్లూరు సేనాని పి. బాలకృష్ణారెడ్డి గారలు రక్తం వుడుకెక్క చేసే ప్రసంగాలు చేశారు. వన్నుల ఎగవేత, దహనకాండ, సి ఆర్ పి సాంఘిక బహిష్కరణ, సమైక్యతావాదులకు తగిన శాస్తి - రాష్ట్రసాధనకు ఇవన్నీ అవసరమన్నారు. కాంగ్రెస్ నాయకులు జనరాష్ట్ర ప్రాంతీయ మార్పు చెందడాన్ని గర్జించారు.

కావలి సమితి అధ్యక్షుడు సమైక్యతావాదిగా వుండడం వ్యక్తుల దాడి సహిస్తున్నారా అని కుమారి సమత అన్నమాటకు సభలో కొంత కలకలం బయలుదేరింది. సమితి ప్రెసిడెంటు సమైక్యతావాది అని ఎవరుచెప్పారు అని సభలో కొందరు ప్రశ్నించారు. ఉదయగిరి సమితి అధ్యక్షుడనబోయి పొరపాటున కావలి అన్నదని సభాధ్యక్షుడు శ్రీ కొండపనాయుడు సమర్థించి, పరిస్థితను శాస్త్ర చల్లపరచారు.

• • •

12 తేది డిస్ట్రిక్టు ఆఫీసు వరండాలో 300 మంది సామూహిక నిరాహారదీక్ష సాగించారు. మరరోజు 200 మంది

## ఒంగోలు ఉద్యమవార్తలు

### అమరణ దీక్ష

ప్రత్యేకాంధ్రరాష్ట్ర సిద్ధికోసం ఒంగోలులో కొత్తపట్నం బస్టాండువద్ద శ్రీ సింగరాజు వెంకటేశ్వర్లు 16 తేది నుండి అమరణ నిరాహారదీక్షకు పూనుకొన్నారు.

### బంద్ - ప్రముఖుల అరెస్టు

19 తేది బంద్ ప్రశాంతంగా జరిగింది. దాదాపు వెయ్యిమంది ప్రత్యేకాంధ్ర నినాదాలతో ఊరేగింపు చేశారు. 1వ టౌను పోలీసుస్టేషను ముందు 88 మంది ఉద్యమకారులు పికెటింగ్ చేయగా వారిని పోలీసు అరెస్టుచేసింది. వారికి 'కోర్టు లేచేవరకు' శిక్ష విధింపబడింది. అరెస్టయిన వారిలో మాజీ మునిసిపల్ ఛైర్మన్ కాకాని లక్ష్మీనరసింహం, జి. కాం. అధ్యక్షుడు మహమద్ ఖాసింసాహెబ్, టౌన్ కాంగ్రెసు అధ్యక్షుడు వి. వెంకటేశ్వర రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నాయని పార్థసారధి, కార్యదర్శి బి. శేషశాయి, లాయర్లు ఎ. వి. సుబ్బారావు, రావినూతల హనుమంతరావు, పత్తిపాటి చలమయ్య, డాక్టర్ లిల్లీసుందరం, కె. స్వరాజ్యలక్ష్మి వగైరాలున్నారు. ఒంగోలు తాలూకా పోలీసుస్టేషన్ ముందు పికెటింగ్ చేసి ఎన్. జి. ఓ. సంఘ అధ్యక్ష ఉపాధ్యక్షులు బి. వెంకటేశ్వర్లు, జయరావు, డాక్టరు బి. కొండయ్య అరెస్టయ్యారు.

మొత్తం అరెస్టయినవారి సంఖ్య 149. అందరికీ 'కోర్టులేచేవరకు శిక్ష' విధించారు.

### టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ పికెటింగ్

21 తేది ఉదయం వై అంబేద్కర్‌నగర్ వాసులు, ఆంధ్రకేసరి జాయింట్ యాక్షన్ కమిటీవారు టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ ముందు పికెటింగ్‌చేసి, ఉద్యోగులను బయటికి రప్పించి, ఆరోజు పనికి హాజరుకాకుండా చేశారు.

17 తేది కొత్తపట్నం బస్టాండువద్ద ఉద్యమకారులైన డాక్టరు [illegible]య్య వగైరా 12 మందిని అరెస్టుచేసి వదిలేశారు.

16 తేదీన తాలూకా పోలీసు స్టేషన్‌మీద వై ఆంధ్ర పతాకం ఎగురవేసినందుకు డాక్టరు లిల్లీసుందరం, కొప్పర విజయలక్ష్మి, ఎం. అమృతవల్లి, వి. సుకన్య, కె. రుక్మిణీదేవి వగైరా మహిళామండలి వారిని అరెస్టుచేశారు. ఆదేరోజు కొత్తపట్నం బస్టాండువద్ద ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించి, శాసనవుల్లంఘన జరిపినందుకు దావదర్ల వెంకటరావు వగైరా 20 మందిని అరెస్టుచేశారు.

మిసెంజర్ కోర్టులో హాజరు పర్చగా ఐదు మొదటితరగతి మేజిస్ట్రేట్ కోర్టువారు విడుదలచేశారు.

### ట్యుటోరియల్ కాలేజి విద్యార్థుల ఊరేగింపు

రాజా ట్యుటోరియల్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ పి హెచ్. వి. కృష్ణంరాజు నాయకత్వముకటౌనులోని ట్యుటోరియల్ కాలేజి విద్యార్థులు మేళతాళాలతో పెద్ద పూరేగింపు జరిపారు. సాయంకాలం బాబూరావు పార్కువద్ద మాజీ మునిసిపల్ ఛైర్మన్ శ్రీ ధారా గోపాలశాస్త్రి వై ఆంధ్ర పతాకావిష్కరణ చేశారు. సభకు శ్రీ కృష్ణంరాజు అధ్యక్షతవహించారు. జిల్లా యన్. జి. ఓ. సంఘ కార్యదర్శి శ్రీ [illegible]రావు ఎన్. జి. ఓ. లు రాష్ట్రం సిద్ధించేవరకూ పోరాడడానికి సంసిద్ధులై వున్నారన్నారు. మరొక యన్. జి. ఓ. నాయకుడు శ్రీ ప్రభాకరరావు శాంతియుతంగానే పోరాటం సాగాలన్నారు. నెల్లూరు జైలులో డిటెన్యూగావుండిన బి. సుబ్బారెడ్డి జైలు పరిస్థితులను, తన అనుభవాలను వివరించారు.

### ఉద్యమంలో టీచర్లు

జిల్లాలోని ఉపాధ్యాయులు శ్రీ సిహెచ్. కోటేశ్వరరావు అధ్యక్షతన 20 తేది సమావేశమై ప్రత్యేకాంధ్రోద్యమంలో కాలేజి లెక్చరర్లు, పాఠశాలోపా

—కొనవ 6 వ పేజీలో

### నెల్లూరులో పీటర్ పాల్



17 తేది నెల్లూరులో జరిగిన జిల్లా హరిజన - క్రిస్టియన్ మహాసభ ఉద్యమాన్ని సమర్థించింది. ఆ సభలో వేర్పాటు కాంగ్రెస్‌వాది, పత్రికాధిపతి శాసనసభ్యుడు శ్రీ పీటర్ పాల్ ఉపన్యసిస్తున్నారు. రెవరెండ్ ఫాదర్ ఇమ్మాన్యుయేల్, వెంకటగిరి ఎం ఎల్. ఎ ఓరేపల్లి వెంకటసుబ్బయ్య వేదికమీద వున్నారు.

యువకులు చుట్టుపక్క గ్రామాల్లో సైకిల్ ర్యాలి జరిపారు. 7 తేది మునుసూరు కార్యాచరణ సమితి రు సర్‌పంచ్ శ్రీ ఎం. వల్లారెడ్డి అధ్యక్షతన రెండెద్దుల బండ్ల ఉత్సవం నిర్వహించారు; భజనలు, నినాదాల సంగీతం ఖలేరణించింది.

### గూడూరు సన్మానం

మునిసిపల్ మాజీ వైస్‌ఛైర్మన్, పట్టణ ప్రజా పరిషత్ అధ్యక్షుడు శ్రీ సిద్దారెడ్డి వెంకటరామరెడ్డి హైదరాబాదు జైలునుండి విడుదలై 17 తేది గూడూరుకు చేరినప్పుడు పౌరులు వారికి అపూర్వమైన స్వాగతం ఇచ్చి గొప్పగా సన్మానించారు. పట్టణ కొండల్‌బలం చేకూర్చిందన్నారు. టీచర్లు అసోసియేషన్ పక్షంగా శ్రీ అశ్వలం శ్రీనివాసరావు మాట్లాడుతూ వెంకటరామరెడ్డి సేవలు మరవరానివన్నారు. పోస్టల్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రతినిధి శ్రీ సి. సోమసుందరం వెంకటరామరెడ్డి ప్రతిభా విశేషాలను కొనియాడారు. పట్టణ ఎన్. జి. ఓ. సంఘాధ్యక్షుడు శ్రీ కె. మహాదేవయ్య వెంకటరామరెడ్డి మీదమోపిన నేరాలన్నీ నిరాధారాలని, అసత్యాలని అన్నారు. విద్యార్థి శ్రీ కె. చంద్రమౌళి వెంకటరామరెడ్డి ప్రథమశ్రేణి నాయకుడని పేర్కొన్నారు. శ్రీయుతులు కె. ఎస్. ఆర్.

### గంగపట్నం శిబిరం



"బ ధుమిత్ర సకుటుంబ సపరివారంగా" అంటారే, ఆ విధంగా వుంటున్నాయి గ్రామాల్లో నిరాహార దీక్షాశిబిరాలు. వృద్ధులు, యువకులు, పిల్లలతోకూడిన గంగపట్నం (నెల్లూరు తాలూకా) శిబిరమే సాక్ష్యం.

పొలిమేరలనుండి కలిసికట్టుగా వుత్సవంతో ధర్మరాజస్వామి మైదానానికి వచ్చారు. శ్రీ మొగిలి లీలామోహన్ అధ్యక్షతన సభ జరిగింది. అసంఖ్యాకమైన సంఘాలు, వ్యక్తులు పూలమాలల రూపంలో శ్రీ వెంకటరామరెడ్డిమీద తమ ప్రేమాభిమానాలను కురిపించారు.

జిల్లా ఎన్. జి. ఓ. సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ ఆర్. వి. రాఘవులు వెంకటరామరెడ్డి గారి రాక ఎన్. జి. ఓ. లకు, ప్రజలకు ఆంజనేయులు, కమ్మిలి వెంకటసుబ్బయ్య, తెనాలి కోటయ్య, సయ్యద్ ఖాదర్, ప్రసాద రావుగారలు కూడా ప్రశంసాప్రసంగాలు చేశారు.

చివరన శ్రీ వెంకటరామరెడ్డి మాట్లాడుతూ సమ్మెలో పాల్గొనని గజెటెడ్ ఉద్యోగులకు సంఘ బహిష్కారం జరింపచేయాలన్నారు. సైన్యాన్ని, సి ఆర్ పి ని రాష్ట్రంనుండి వుపసంహరించాలన్నారు.

—కొనవ 6 వ పేజీలో



కొత్తపట్నం మహిళల సామూహిక నిరాహారదీక్ష

## నెల్లూరు నలుచెరగుల్లో
### విమర్శకుడు

### ధనేంకుల విడుదల

శ్రీ ధనేంకుల నరసింహం హైకోర్టు ఉత్తరువుతో 17 తేది ముషీరాబాద్ జైలు నుండి విడుదలచేయబడ్డారు. ఆర్ వి. సి. కొండయ్య, శ్రీ ఎం. వెంకయ్యనాయుడు వున్నారు.

### బంద్–అరెస్టులు

19 తేది బంద్ 'బందేనా?' అనిపించేట్లు జరిగిపోయింది. సంఘర్షణసమితి తరఫున శ్రీ దవ్వూరు శేషయ్య నాయకత్వంలో కలెక్టరాఫీసుముందు పికెటింగ్ జరిగింది. 69 మంది – వారిలో 9 మంది స్త్రీలు– అరెస్టయ్యారు. స్త్రీలకు మూడురోజులు, పురుషులకు వారంరోజులు శిక్ష విధించారు.

### ఐ. టి. రాక

ఎన్. జి. ఓ. రాష్ట్ర నాయకులు శ్రీ ఐ. టి. రామకృష్ణరావు, శ్రీ డి. వెలుగొండయ్య 21 తేది నెల్లూరికి వచ్చారు. టౌనుహాల్లో శ్రీ జితేంద్రనాథబాబు అధ్యక్షతన జరిగినసభలో గెజిటెడ్ అఫీసర్లు పాల్గొనడం విశేషం. పి. ఏ. (కో ఆపరేటివ్) శ్రీ కె. ఎల్. స్వామి ప్రసంగిస్తూ నాయకులను నమ్ముకొంటే గోతిలో పడ్డాం, ఐ. టి. యే ఉద్యమాన్ని నడపాలి అన్నారు.

### "ఆంధ్రజ్యోతి" మీద ఆగ్రహం!

సమ్మెనుగూర్చి ఎన్. జి. ఓ.ల్లో వాదోపవాదాలు చెలరేగుతున్నాయని, నాల్గవతరగతి ఉద్యోగులు కొన్ని షరతులతో సమ్మె విరమించుకో చూస్తున్నారని 21 తేది 'ఆంధ్రజ్యోతి' లో వచ్చిన నెల్లూరు వార్తకు కిరసనగా కొందరు ఎన్. జి. ఓలు పత్రికను తగలబెట్టి, అప్పత్రికవిలేకరి శ్రీ ఎం. మారుతీరావును కొట్టి క్షమాపణ చెప్పించారట. తాను అర్థపూర్వ వంపానని మారుతిచేత 'ఆంధ్రజ్యోతి' కి సవరణ కూడా పంపించారట.

ఇంకో వారపత్రిక ఆఫీసుమీదకూడా కొందరు దండెత్తారట

తప్పువార్తకు సవరణ, ఖండన సక్యమార్గం; దౌర్జన్యంకాదు!

### రష్యాకు రామకోటయ్య

రైట్ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ వరుచూరు రామకోటయ్య కమ్యూనిస్టుపార్టీ ఆహ్వానంపై మూడ్నెల్ల పర్యటనకు రష్యాకు వెళ్లారు.

### బస్సుల టాక్సేషన్

బస్సుల, లారీల టాక్సు చెల్లించుకు ఫిబ్రవరి 7 తేది దాకా గడువు పొడిగిస్తూ, రెండు వాయిదాల్లో కట్టమని శ్రీ కె. జి. ఇచ్చిన ఉత్తరువుమీద కొందరు హైకోర్టులో రిట్ వేశారని, రిట్ దాఖలా చేసినవారికి ఫిబ్రవరి 28 తేది దాకా గడువు పొడిగిస్తూ హైకోర్టు ఉత్తరువు ఇచ్చిందని శ్రీ కె. వి. ఆర్. తెలియచేస్తున్నారు.

### కావలి వివరణ

'వేర్పాటువాదుల విచ్ఛిన్నకర ఆందోళనను ఎదుర్కొని సమైక్యతను కాపాడవలసింది' అని కావలిలో కొందరు ప్రకటన చేసినట్లు 22 తేది 'విశాలాంధ్ర' లో వచ్చినవార్తతో తమకేమీ సంబంధం లేదని బి. సుబ్బారావు, బి. సుబ్బారావు, పి. వెంకటరమణయ్య, బి. మాల్యాద్రి, చింతాల బుజ్జయ్య వివరిస్తున్నారు.

### తలుపూరు దీక్ష, ర్యాలి

తుమ్మల తలపూరు యువజన సంఘం ఆధ్వర్యాన 15 రోజులపాటు రిలే నిరాహార దీక్ష శిబిరం జరిగింది. 15 తేది తలుపూరు నుండి బయలుదేరిన బస్ ర్యాలి పొనకలూరు, కలుజాయి, రావూరు, సైదాపురం చుట్టుకొని తలపూరు చేరింది. గ్రామపెద్దలందరూ ఇందులో పాల్గొన్నారని శ్రీ కె. బుజ్జయ్యనాయుడు వ్రాస్తున్నారు.

### దోర్నాల పోలిస్ స్టేషన్ మీద జైఆంధ్ర జండా

ఉదయగిరి తాలూకా కంభసముద్రం, కృష్ణాపురం ప్రజలు, విద్యార్థులు 19 తేది జైజై నినాదాలతోపోయి; దోర్నాల పోలిస్ స్టేషన్‌మీద కంభసముద్రం సర్పంచ్ శ్రీ మల్లు వెంకటేశ్వరరెడ్డిచే జై ఆంధ్ర జండా ఎగురవేయించారు. పోలిస్ స్టేషన్ ముందు జరిగిన పికెటింగులో వెంకటేశ్వరరెడ్డి, ఎం. ఎస్. సి. విద్యార్థి శ్రీ మల్లు జయరామరెడ్డి ఎలిమెంటరీస్కూలు హెడ్మాష్టరు శ్రీ బి. బి. రంగారెడ్డి, హైస్కూలు టీచరు శ్రీ బి. నరసింహం వగైరా 7 మంది నిర్బంధంలోకి తీసుకో బడ్డారు.



కావలి మునిసిపల్ ఛైర్మన్ శ్రీ దర్శి సత్యనారాయణ గుప్త కుమార్తె సౌభాగ్యవతి వరలక్ష్మి; పెరిదేపి, శ్రీ భాస్కరుని అప్పయ్య కుమారుడు శ్రీ వెంకటసుబ్బారావు బి. ఎస్‌సి (ఎం. టెక్.) వీరి వివాహం 7 తేది కావలిలో జరిగింది.

దాని నాయకులు అక్షేపించడం; మాత్ర ప్రాయంగా వేర్పాటును అంగీకరిస్తే తప్ప ఎవ్వరూ ఢిల్లీకి వెళ్ళకూడదని ఆంక్ష విధించడం దీన్ని సూచిస్తుంది. మరో ముఖ్య విషయం-శాసన సభ్యులందరిని రాజీనామా ఇవ్వమంటున్నారు శ్రీ తెన్నేటి విశ్వనాథం అసెంబ్లీని రద్దుచేయమనికూడా సూచిస్తున్నారు. రాష్ట్రం విర్పాటైనా రాజ్యం చేతిలోనే వుండాలని బి. వి మోహనరావు కాంగ్రెస్ నాయకులందరి అభిలాష. మధ్యంతర ఎన్నికలు వస్తే, తామే అధికారానికి రావచ్చునని కాంగ్రెసేతరుల అభిప్రాయం. అంటే ఉద్యమనాయకత్వం కాంగ్రెస్–కాంగ్రెసేతరులుగా చీలిపోవడానికి బీజాలు పడ్డాయన్నమాట. ఎవరికి వారుగా వ్యవహరించడంకూడా ప్రారంభమైంది. చివరకు ఏ విధంగా పరిణమిస్తుందో, ఏమవుతుందో?

---

### జనవాణి
(2 వ పేజీ తరువాయి)

కాలంగా తీసుకొని తమతమ వ్యక్తిగత ద్వేషాలను తీర్చుకొంటున్నారు. ఇటీవల 'జమీన్‌రైతు' కార్యాలయంమీద జరిగిన దాడి ఈ సత్యాన్ని రుజువుచేసింది.

నెల్లూరు —కె. రామారావు (బి. ఎస్. సి)

### మేమూ చేరుతాం!

మనజిల్లాలో చాలామంది నాయకులు ఆంధ్రోద్యమాన్ని హింసాకాండతో ముందుకు తీసుకుపోవాలనుకొంటున్నారు. కాని కె. వి ఆర్. మాత్రం దౌర్జన్యకాండకు దిగవద్దని ప్రజలను పదేపదే హెచ్చరిస్తున్నారు. ప్రశాంత వాతావరణంలో ఉద్యమాన్ని నడిపించాలని నిశ్చయించుకొన్న కె. వి. ఆర్. ఆంధ్రరాష్ట్ర శ్రేయస్సును, ఆంధ్రప్రజల క్షేమాన్ని కోరిన మానవత్వంగల నాయకుడనిపించుకొన్నారు.

నేను, నాతోటి సోదరీమణులు కొంత మంది ఉద్యమంలో దిగాలనుకొన్నాము. కాని నెల్లూరు మహిళలకు మంచి నాయకత్వం లేనందున ముందుకు వచ్చేందుకు జంకుతున్నాము. ఎవరైనా పర్యాదగల ఒక మంచి సంసార స్త్రీ నాయకత్వం శాంతియుతంగా వహిస్తే నెల్లూరులో కూడా చాలామంది సంసార స్త్రీలు ముందుకు వస్తారని నా ఉద్దేశం.

నెల్లూరు —తుమ్మల సీతాదేవి

---

### వై. వి. రావు
(4 వ పేజీ తరువాయి)

ఎరుగని అర్భకులుకూడా డైరెక్టర్లయిపోతున్నారు. ఊహాశక్తి బొత్తిగాలేని వాళ్లంతా డైరెక్టర్లుగా చెలామణి అవుతున్నారు.

ఆనాటి దర్శకుల్లోనూ వై. వి. రావు అంతటి ప్రతిభావంతుడు, అన్ని శాఖల్లోనూ చేయితిరిగిన అనుభవజ్ఞుడు, తెరవెనుకే కాకుండా తెరమీదకూడా, హీరోగ నేకాక విలన్‌గాకూడా రాణించి, 'కేరక్టర్ యాక్టర్' అనిపేరు తెచ్చుకొన్నవారు ఎవ్వరూలేరు. అన్నిశాఖల్లో చిత్రాలను నిర్మించి, దర్శకత్వం వహించినవారూలేరు. ఆనాటికే కాదు, ఈనాటికీలేరు.

దాదాపు పదేళ్ల వై. వి. రావు మహోజ్వలంగా ప్రకాశించాడు. తర్వాత అకస్మాత్తుగా మరుగునపడిపోయాడు. మానసికంగా నైతికబలం లేకపోవడంవల్ల దెబ్బతిన్నాడు. ఆరోగ్యం చెడిపోయింది జీవితంలో అన్నివిధాలా నష్టపోయాడు. మానసికంగా వ్యధలకు గురియయ్యాడు. ఆ దెబ్బలనుండి మళ్ళీ కోలుకోలేకపోయాడు. చివరిదశలో వై. వి. రావు బెంగుళూరు చేరాడు అక్కడే కన్నుమూశాడు.

'వేనాద్రి శిఖరాన వెలిగిన జ్యోతి మినుకుమని కాసేపు కునికిపోయింది.'

### ఒంగోలు వార్తలు
(5వ పేజీ తరువాయి)

ధ్యాయులు అందరూ పాల్గొనాలని, 25 తేది కలెక్టరాఫీసుముందు ప్రారంభం కాబోయే నిరాహారదీక్షల్లో, ఊరేగింపులో ఉపాధ్యాయులు చేరాలని విజ్ఞప్తిచేసి దాదాపు 200 మంది టీచర్లు హాజరైన ఈ సమావేశంలో ఎం.ఎల్.సి లు శ్రీ మన్నవ గిరిధరరావు, శ్రీ సింగరాజు రామకృష్ణయ్య తదితరులు ప్రసంగించారు. సిహెచ్. కోటేశ్వరరావు కన్వీనరుగా 12 మంది సభ్యులతో జిల్లా ఉపాధ్యాయ సార్వభౌమ సంఘం ఏర్పాటుచేశారు.

### పెళ్లకూరు
(మొదటిపేజీ తరువాయి)

మయ్య, రామస్వామిరెడ్డిగార్ల నడిగినా నేను చెప్పేది నిజమని రుజువవుతుంది."

రామచంద్రారెడ్డిగారు చెప్పిన మాట ఇది. దీనిమీద వ్యాఖ్య అనవసరం.

శ్రీ బి. వి. సుబ్బారెడ్డిగారు గుంటూరుకు పోతూ 21తేది నెల్లూరులో ఆగి, లోచేసి, సాయంత్రం మృతవీరు స్థూపాన్ని చూడి పోయారట. వారిరాక విషయం ముందు తెలియదు. ఇతర దినపత్రికల విలేఖరులు కూడా వారిని కలుసుకోలేకపోయారు అందువల్లే ఆ పత్రికల్లో ఏమీరాలేదు.

బి వి. రాకగురించికాని, పెళ్ళకూరు వార్త గురించికాని ఆ దినపత్రికల్లో చూచేంతవరకూ తెలియదు కాబట్టి నెల్లూరులో బి వి. ఆ మాట చెప్పారో లేదో మేము చెప్పలేము. చెప్పివుంటే లేనిది ఎందుకు చెప్పారో అర్థం కావడంలేదు. చెప్పకుంటే ఈవార్త ఎట్లా పుట్టిందో తెలియడంలేదు.

### ఎవరికివారే!
(మొదటి పేజీ తరువాయి)

సంఘటిత ఇప్పుడు అకస్మాత్తుగా బ్రాంతకాని కొద్దిండా అనిపిస్తుంది. బి. వి. ప్రకటనబట్టి ఆయన– మంత్రిత్రయం పట్ల భేదాలున్నట్లు ధ్వనించినా, అవరకు అందరూ సర్దుకోబోయేట్లే వున్నారు. కాకపోయినా బి. వి. అంటే ఇంతా బయటకూడా 'గ్లామర్' తగ్గినట్లేవుంది. ఆయన ప్రకటనలు 'సీరియస్'గా తీసుకోవడంలేదు. ఆయన్ను విమర్శించడం ప్రారంభమైనదంటే అదే అనుకోవాలి!

కాంగ్రెసేతర నాయకులు కాంగ్రెస్ నాయకులను అనుమానించడం ప్రారంభించారా అనిపిస్తుంది మంత్రులు ముగ్గురు ఢిల్లీ పోవడాన్ని కేంద్ర కార్యాచరణ సమితి,

### ఉద్యమ వార్తలు
(5వ పేజీ తరువాయి)

### విప్లవంద్వారా సాధించుకోగలం!

19 తేది గూడూరు పొరజీవితం పూర్తిగా స్తంభించిపోయింది. బ్రహ్మాండమైన ఊరేగింపు జరిగింది.

సాయంత్రం జరిగిన బహిరంగసభకు శ్రీ సిద్దారెడ్డి వెంకటరామిరెడ్డి అధ్యక్షత వహిస్తూ; కేంద్ర ప్రభుత్వము, ఉద్యమంలోని కాంగ్రెస్ నాయకుల దౌర్బల్యంవల్ల ఆంధ్రోద్యమ రూపురేఖలే మారిపోతోతున్నాయని; ఇంక ఏ మాత్రం ఆలస్యం జరిగినా విప్లవంద్వారా ప్రత్యేకాంధ్రను మనం సాధించుకోగలమని వక్కాణించారు.

వెంకటగిరి శాసనసభ్యుడు శ్రీ ఓరేపల్లి వెంకటసుబ్బయ్య, వెనుకబడిన – దళిత జాతుల ప్రజలందరూ స్వచ్ఛందంగా ఉద్యమంలో పాల్గొంటున్నారని చెప్పారు.

• • •

20 తేది రాత్రి గూడూరులో కాగడాల ఊరేగింపు జరిగింది. కోడూరు సుందరరామిరెడ్డి, మనుబోలు వరదారెడ్డి, ఉద్దా సత్యనారాయణమూర్తి అధ్వర్యంలో వందమంది యువకులు కాగడాల ఊరేగింపు జరిపారు. సమాధానమా? పోరాటమా? వెంటనే ఏదో ఒకటి తేల్చండి అంటూ నినాదాలిచ్చారు.

### ఆంధ్రసేన వార్తలు

ఎరువులు, కిరోసిన్ ఆయిలు మున్నగు నిత్యావసర వస్తువులను దుకాణముల ముందు బోర్డులలో ప్రకటించిన ధరలకు అమ్మాలని; లేకుంటే జరుగు నష్టానష్టములకు తాము బాధ్యులుకామని జిల్లా ఆంధ్రసేన అధ్యక్షుడు శ్రీ పి. బాలకృష్ణారెడ్డి హెచ్చరిస్తున్నాడు. అధికధరలకు అమ్మే వారి సమాచారాన్ని తమ కార్యాలయానికి తెల్పవలసిందిగా కోరుతున్నారు.

• • •

18 తేది వెంకటగిరి ఆంధ్రసేనవారు దొంగతనంగా తరలా అవుతుండిన 85 యూరియా బస్తాలను పట్టుకున్నారు. ఇవి వెంకటగిరి వ్యాపారి బట్టు వెంకటకృష్ణయ్యకు చెందినవట. వీటిని అసామి సమక్షంలో న్యాయమైనధరకు రైతుల కమ్మాలనేది ఆంధ్రసేన ఉద్దేశ్యమట.

19 తేది మధ్యాహ్నం శ్రీ పి. పాపానాయుడువద్ద దాచివుంచబడిన ఆరు కిరోసిన్ పీపాలను వెంకటగిరి ఆంధ్రసేన బయటకు తీసి, వాటిని శిబిరంవద్దకుచేర్చి, వ్యాపారిచేతనే లీటరు 70 పైసల వంతున అమ్మించారు!

• • •

ఆంధ్రసేన ఆధ్వర్యంలో ప్రజల కొరకు పొనకలూరులో ప్రజా ఉచిత వైద్యశాల శ్రీ దేగా రామగోపాలరెడ్డి అధ్యక్షతన 19 తేది ప్రారంభించబడిందని, ఎం. ఎల్. ఏ. శ్రీ నువ్వుల వెంకటరత్నం నాయుడు, సమితి అధ్యక్షుడు శ్రీ కాకాణి రమణారెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారని; ఇప్పటివరకు రూ 1500 లు విరాళాలు వసూలయ్యాయని శ్రీ పి. బాలకృష్ణారెడ్డి తెలియచేస్తున్నాడు.

• • •

17తేది బుచ్చి ఆంధ్రసేన అధ్వర్యంలో 15 మంది పోలిస్ స్టేషన్‌వద్ద పికెటింగ్ జరిపి, అరెస్టు గావించబడి, కోవూరు జైలులో వారం రోజులు శైదు అనుభవిస్తున్నారు.

16 తేది బుచ్చి సంఘర్ష సమితి అధ్వర్యంలో 15 మంది పికెటింగ్ జరిపి అరెస్టయ్యారు. జి. వ. ఉపాధ్యక్షుడు శ్రీ జి. పరంధామరెడ్డి, శ్రీ రేబాల రాధాకృష్ణారెడ్డి నాయకత్వం వహించారు.

"SPENCER'S"
**SODA & COOL DRINKS**

"స్పెన్సర్స్" వారి

సోడా మరియు చల్లనిపానీయములు

ఈ క్రిందిచోట్ల ఎల్లప్పుడు దొరకును

1. నెల్లూరు యునైటెడ్ బిజినెస్ కోఆపరేటివ్‌బ్యాంకు ఎదురుగా. ఫోన్: 977.
2. పూర్ణా బిస్కెట్ ఫ్యాక్టరీవారి షో రూము సుబేదారుపేట.
3. లక్ష్మీ మెడికల్స్ లీలామహల్ సెంటరువద్ద.
4. బి. కాలేషా బేకరీ సంతపేట సెంటరు.

Edited, Printed and Published by M. Sree Ramamurthy, at the Zamin Ryot Press, 170, Tipparajuvari Street, Nellore (A. P.)